విలేఖరులు కావలెను

రాష్ట్ర వ్యాప్తముగా అన్ని జిల్లా లకు బ్యూరోలు, స్టాఫ్ రిపోర్టర్ లు, నియోజకవర్గ స్థాయి ఇంచార్జ్ లు, మండలముల వారిగా రిపోర్టర్ లు కావలెను.

(అనుభవము కలవారికి ప్రాధాన్యత కలదు)

పూర్తి వివరములకు : 6281086394 సంప్రదించగలరు

ఎడిటర్ చల్లా శ్రీకాంత్



# రాయల్ జర్నలిజం

ద్విభాషా దినపత్రిక

ROYAL JOURNALISM

RNI : APBIL/2023/86665

గుంటూరు | సంపుటి : 01 | సంచిక : 166 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | ఆదివారం 7 జూలై 2024 | పేజీలు : 8 | వెల :రూ 2-00

GUNTUR | VOL-01 | ISSUE - 166 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 7 SUNDAY JUNE 2024 | PAGES : 8 | Rs :2-00


## అయోధ్య ఫలితం.. గుజరాత్‌లోనూ రిపీట్: రాహుల్



అహ్మదాబాద్: అయోధ్యలో భాజపాను ఓడించినట్లే.. గుజరాత్‌లోనూ ఆ పార్టీపై ఇండియా కూటమి విజయం సాధిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత, రాయ్‌బరేలి ఎంపీ రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో పార్టీ నేతలతో నిర్వహించిన సమావేశంలో రాహుల్ మాట్లాడారు. '' కలిసికట్టుగా పోరాడి అయోధ్యలో భాజపాను ఓడించినట్లే.. గుజరాత్‌లోనూ నరేంద్రమోదీని, ఆ పార్టీని ఓడిస్తాం. విమానాశ్రయ నిర్మాణం పేరుతో అయోధ్యలోని సామాన్యుల భూములను కొల్లగొట్టారు. ఎంతో మంది తమ విలువైన స్థలాలు కోల్పోయారు. రామమందిర ప్రారంభోత్సవానికి దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులను, ధనవంతులను ఆహ్వానించిన కేంద్రం.. స్థానికులను మాత్రం పిలవలేదు" అని విమర్శించారు. ఇటీవల రాజ్‌కోట్‌లోని గేమ్‌జోన్‌లో అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను రాహుల్ పరామర్శించారు. కేంద్రం తీసుకొచ్చిన అగ్నివీర్ పథకంపై తీవ్ర పార్లమెంట్ వేదికగా తీవ్ర అభ్యంతరం తెలిపిన రాహుల్ గాంధీ.. తాజాగా 'ఎక్స్' లో విమర్శలు గుప్పించారు. విధి నిర్వహణలో ఇటీవల ప్రాణాలు కోల్పోయిన అగ్నివీరుడు అజయ్‌కుమార్ కుటుంబానికి ప్రభుత్వం తరఫున ఎలాంటి పరిహారం లభించలేదని ఆరోపించారు. ఈ మేరకు ఆయన ఓ వీడియోను పోస్టు చేశారు. ఆర్మీ గ్రూప్ ఇన్సూరెన్స్ ఫండ్ నుంచి రూ.48 లక్షలు, ఓ ప్రైవేటు బ్యాంకు నుంచి మరో రూ.50 లక్షలు వచ్చినట్లు అగ్నివీరుడి తండ్రి చెప్పారని.. అయితే అతడికి ప్రభుత్వం నుంచి రావాల్సిన ఎక్స్‌గ్రేషియా సంగతి ఏంటని రాహుల్ ప్రశ్నించారు. జీతం బకాయిలు ఎందుకు అతడి ఖాతాలో జమ చేయలేదని నిలదీశారు." ప్రభుత్వం కేవలం ఇన్సూరెన్స్ మాత్రమే చెల్లించింది. ఎక్స్‌గ్రేషియా ఇవ్వలేదు. ఈ రెండింటికీ తేడా ఉంది. అగ్నివీరుడి కుటుంబానికి ఇన్సూరెన్స్ కంపెనీలే చెల్లించాయి తప్ప, ప్రభుత్వం ఇచ్చిందేమీ లేదు" అని రాహుల్ అన్నారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన అమరవీరుల కుటుంబాలను కేంద్రం గౌరవించి తీరాలని, కానీ ప్రధాని మోదీ మాత్రం.. వారిపై వివక్ష చూపుతున్నారని రాహుల్ విమర్శించారు. ఇది జాతీయ భద్రతకు సంబంధించిన అంశమన్న ఆయన.. కేంద్రం ఏమనుకున్నా సరే.. ఈ అంశాన్ని పదేపదే లేవనెత్తుతూనే ఉంటానని తెలిపారు. రక్షణ బలగాలను ఇండియా కూటమి ఎప్పటికీ బలహీన పరచబోదని స్పష్టం చేశారు.

## పవన్ కళ్యాణ్‌కు వంగా గీత సవాల్



అమరావతి :ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అడవులు పర్యావరణ, పంచాయతీరాజ్ శాఖల మంత్రిగా పాలనలో తన మార్కు చూపించేందుకు ప్రయత్నం చేస్తున్నారు. వరుస సమీక్షలతో శాఖల ప్రక్షాళనకు రంగంలోకి దిగారు. పలు కీలక నిర్ణయాలు తీసుకుంటూ పాలనలో పవర్ స్టార్ మార్క్ చూపిస్తున్నారు. ఇందులో భాగంగా ఆయన ఆయన పరిధిలో ఉన్న శాఖలలో కీలక నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఇక తాజాగా పవన్ కళ్యాణ్ ఎర్రచందనం స్మగ్లింగ్ కట్టడి చేయాలని, ఎర్రచందనం స్మగ్లింగ్ వెనుక ఉన్న పెద్ద తలకాయలను పట్టుకోవాలని అధికారులను ఆదేశించారు. శేషాచలామ్ అడవుల్లో ఎర్ర చందనం స్మగ్లింగ్ వెనుక ఉన్న కింగ్ పిన్ లను అరెస్ట్ చెయ్యాలన్నారు. ఇక అంతకుముందు వైసీపీ నేతలు పెద్ద రెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డి ఎర్రచందనం స్మగ్లింగ్ గ్యాంగ్ వెనుక ఉన్నారని పవన్ కళ్యాణ్ సంచలన ఆరోపణలు చేశారు. పిఠాపురం పర్యటన సమయంలోనే నేపాల్ కు ఎర్ర చందనం స్మగ్లింగ్ చేసిన గ్యాంగ్ వెనుక ఉంది పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, మిథున్ రెడ్డి ఉన్నారని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. వైసీపీ నాయకుల సపోర్ట్ తోనే దందా జరుగుతుందన్నారు. ఈ క్రమంలో తాజాగా పవన్ కళ్యాణ్ ఆరోపణలపై స్పందించిన వంగా గీత పవన్ కళ్యాణ్ కు సవాల్ విసిరారు. పదేపదే ఆరోపణలు చేయడం కాదని విచారణ చేసి నిజా నిజాలు నిగ్గు తేల్చాలని వంగా గీత పేర్కొన్నారు. కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ మీ ప్రభుత్వమే అధికారంలో ఉంది కాబట్టి ఎలాంటి విచారణకైనా తాము భయపడేది లేదని విచారణ జరుపుకోవాలని పవన్ కళ్యాణ్ కు సవాల్ విసిరారు. పదేపదే ఆరోపణలు చేసి, వ్యక్తులను ఇబ్బంది పెట్టే కన్నా, విచారణ చేస్తే అసలు విషయం బయట పడుతుందన్నారు. నేరం రుజువైతే చర్యలు తీసుకోవాలని వంగా గీతా అభిప్రాయం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా కక్షపూరిత రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. హైకోర్టు ఆదేశాలు కూడా లెక్కచేయకుండా వైసిపి పార్టీ భవనాలను కూల్చివేయడం దారుణమని వంగా గీతా అభిప్రాయం వ్యక్తం చేశారు.

## అయోధ్య ఫలితం.. గుజరాత్‌లోనూ రిపీట్: రాహుల్

అహ్మదాబాద్: అయోధ్యలో భాజపాను ఓడించినట్లే.. గుజరాత్‌లోనూ ఆ పార్టీపై ఇండియా కూటమి విజయం సాధిస్తుందని కాంగ్రెస్ అగ్రనేత, రాయ్‌బరేలి ఎంపీ రాహుల్ గాంధీ ధీమా వ్యక్తం చేశారు. అహ్మదాబాద్‌లో పార్టీ నేతలతో నిర్వహించిన సమావేశంలో రాహుల్ మాట్లాడారు. '' కలిసికట్టుగా పోరాడి అయోధ్యలో భాజపాను ఓడించినట్లే.. గుజరాత్‌లోనూ నరేంద్రమోదీని, ఆ పార్టీని ఓడిస్తాం. విమానాశ్రయ నిర్మాణం పేరుతో అయోధ్యలోని సామాన్యుల భూములను కొల్లగొట్టారు. ఎంతో మంది తమ విలువైన స్థలాలు కోల్పోయారు. రామమందిర ప్రారంభోత్సవానికి దేశ వ్యాప్తంగా ఉన్న ప్రముఖులను, ధనవంతులను ఆహ్వానించిన కేంద్రం.. స్థానికులను మాత్రం పిలవలేదు" అని విమర్శించారు. ఇటీవల రాజ్‌కోట్‌లోని గేమ్‌జోన్‌లో అగ్నిప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలను రాహుల్ పరామర్శించారు. కేంద్రం తీసుకొచ్చిన అగ్నివీర్ పథకంపై తీవ్ర పార్లమెంట్ వేదికగా తీవ్ర అభ్యంతరం తెలిపిన రాహుల్ గాంధీ.. తాజాగా 'ఎక్స్' లో విమర్శలు గుప్పించారు.

## అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష.. విభజన అంశాలపై చర్చ

హైదరాబాద్: తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డితో ఏపీ సీఎం చంద్రబాబు కాసేపట్లో భేటీ కానున్నారు. ఈ నేపథ్యంలో సీఎంల సమావేశంలో చర్చించాల్సిన అంశాలపై జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో చంద్రబాబు అధికారులతో సమీక్షించారు.

## కేసీఆర్ ఫామ్ హౌస్ కు, జగన్ ప్యాలెస్ కు పరిమితం: సోమిరెడ్డి సెటైర్లు



అమరావతి :ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎన్నికలలో వైసీపీ ఓటమిపాలు కావడంతో టీడీపీ కూటమి అధికారాన్ని చేపట్టి పాలన కొనసాగిస్తోంది. ఏపీ సీఎం గా చంద్రబాబు నాయుడు బాధ్యతలు చేపట్టి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతికి ప్రయత్నం చేస్తున్నారు. ఇక ఇదే సమయంలో నేడు ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఏపీ తెలంగాణ రాష్ట్రాల మధ్య ఉన్న విభజన అంశాల పరిష్కారానికి చర్చలు జరుపబోతు న్నారు. ఈ సమయంలో రెండు తెలుగు రాష్ట్రాల మాజీ ముఖ్యమంత్రులపైన టిడిపి సీనియర్ నేత ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సెటైర్లు వేశారు. ఎక్స్ వేదికగా స్పందించిన ఆయన వారిద్దరి గురించి చేసిన కామెంట్స్ ప్రస్తుతం సోషల్ మీడి యాలో వైరల్ అవుతున్నాయి. సోమిరెడ్డి చంద్రమో హన్ రెడ్డి చేసిన కామెంట్స్ లో మొన్నటివరకు ముఖ్యమంత్రిగా వ్యవహరించిన వారిలో ఒకరు ఫామ్ హౌస్ కు, మరొకరు ప్యాలెస్ కు పరిమితమ య్యారని ఆయన సెటైర్లు వేశారు. గతంలో జరిగిన ఎన్నికలలో ఓట్లు వేసి గెలిపించిన ప్రజలకు కనిపించకుండా నియంతలా గా వీరిద్దరూ వ్యవహరించారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు. ఇక ఇదే సమయంలో ప్రస్తుత సీఎంలు చంద్రబాబు నాయుడు రేవంత్ రెడ్డి ప్రజల సమస్యల పరిష్కారమే ఏకైక లక్ష్యంగా ఈరోజు హైదరాబాదులోని ప్రజా భవన్ లో చర్చలు జరపబోతున్నారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి వెల్లడించారు. నేడు చంద్రబాబు, రేవంత్ రెడ్డి చర్చలతో తెలుగు రాష్ట్రాల ప్రజలకు మంచి రోజులు వచ్చాయని రానున్న రోజుల్లో తెలుగు జాతికి నిండు వెలుగులు రావడం ఖాయమని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. ఏపీ తెలంగాణ రాష్ట్రాల సీఎంలు చంద్రబాబు రేవంత్ రెడ్డి భేటీ సానుకూలంగా సాగుతుందని ఇద్దరు రెండు తెలుగు రాష్ట్రాల అభ్యున్నతికి కీలక నిర్ణయాలు తీసుకుంటారని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అభిప్రాయం వ్యక్తం చేశారు. అయితే దీనిపైన నెటిజన్ల నుండి విభిన్నమైన స్పందన వస్తోంది. ఆలు లేదు చూలు లేదు కొడుకు పేరు సోమలింగం అన్నట్టు.. ఇంకా ఇరు రాష్ట్రాల సీఎంలు చర్చలు జరపనేలేదు.. అప్పుడే మంచి రోజులు ఎక్కడి నుంచి వచ్చాయో చెప్పాలంటూ ప్రశ్నిస్తున్నారు. మరికొందరు సీఎం కేసీఆర్, జగన్ గురించి మీకెందుకు.. మీ పాలనలో ప్రజలు సంతోషంగా ఉండేలా చూసుకోండి అంటూ సెటైర్లు వేస్తున్నారు. ఇంకొందరు ఎప్పుడు లేవని నోర్లు ఇప్పుడు లేస్తున్నాయి కేసీఆర్ గురించి, జగన్ గురించి ఎందుకు? ముందు మీ పని మీరు చూసుకోండి అంటూ సలహా ఇస్తున్నారు. మొత్తానికి రెండు తెలుగు రాష్ట్రాల సీఎంల భేటీ వేళ సోమిరెడ్డి వ్యాఖ్యలతో ఆసక్తికర చర్చ జరుగుతుంది.

## టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో వైసీపీ నేతలకు బిగుస్తున్న ఉచ్చు



అమరావతి :ఏపీలో గత వైసీపీ ప్రభుత్వ హయాంలో గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో దాడి జరిగింది. లేళ్ల అప్పిరెడ్డి, దేవినేని అవినాష్ వంటి నేతలు, వారి అనుచరులు ప్రత్యక్షంగా, పరోక్షంగా ఇందులో పాల్గొన్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దీంతో ఒక్కకొక్కరిగా కీలక నేతల అనుచరులను అదుపులోకి తీసుకుంటు న్నారు. ఆధారాలను బట్టి వారిని అరెస్టులు చేస్తున్నారు. ఇదే క్రమంలో ఇవాళ మరో ముగ్గురు వైసీపీ నాయకులు అరెస్ట్ అయ్యారు. టీడీపీ ఆఫీసుపై దాడి కేసులో ఇప్పటికే పోలీసులు ఐదుగురిని అరెస్టు చేసారు. ఇవాళ మరో ముగ్గురిని అరెస్టు చేయడంతో ఈ సంఖ్య 8కి చేరింది. ఇంకా పలువురు అనుమానితులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయారు. వీరి కోసం పోలీసులు ముమ్మరంగా గాలిస్తున్నారు. ఇవాళ అరెస్టు చేసిన వారిలో వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అనుచరులు సత్యం, గోపిరెడ్డి, లంక లబ్బినాయుడు ఉన్నారు. ఈ ముగ్గురు టీడీపీ కార్యాలయంపై దాడిలో నేరుగా పాల్గొన్నట్లు నిర్ధారించారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో పోలీసులు వరుసగా అరెస్టులకు దిగుతుండటంతో అనుమానితులుగా ఉన్న వైసీపీ కార్యకర్తలు, నేతలు ఒక్కొక్కరిగా అజ్ఞాతంలోకి వెళ్లిపో తున్నారు. అయితే పోలీసులు కూడా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి ముమ్మరంగా గాలిస్తున్నారు. వచ్చే వారం మరికొందరిని అరెస్టు చేసే అవకాశం ఉన్నట్లు తెలు స్తోంది. ఇప్పటికే సేకరించిన వీడియో ఫుటేజ్, ఇతర ఆధారాలతో వీరిని కోర్టులో హాజరుపర్చనున్నారు.

## ఏపీలో ఉచిత బస్సు ప్రయాణానికి మహిళలు ఇవి సిద్ధం చేసుకోండి




అమరావతి : రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వం సూపర్ సిక్స్ లో భాగంగా ప్రకటించిన పథకాలను అమలు చేయబోతోంది. అందులో ప్రధానమైంది మహిళలకు ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం. ప్రస్తుతం ఈ పథకం తెలంగాణతోపాటు కర్ణాటకలో కూడా అమలవుతోంది. ఈ పథకం అమల్లో సాధ్యాసాధ్యాలను అధ్యయనం చేసేందుకు ఆర్టీసీ సిద్ధమవుతోంది. రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఇటీవలే విశాఖపట్నంలో మాట్లాడుతూ నెలరోజుల్లో ఈ పథకాన్ని అమల్లోకి తేబోతున్నట్లు చెప్పారు. అధికారులు దీన్ని అధ్యయనం చేస్తున్నారని, త్వరలోనే నివేదిక వస్తుందని తెలిపారు. ఈ నెల మొదటివారంలో ఆయన ఈ ప్రకటన చేశారు. నెలరోజులంటే ఆగస్టులో అమలు చేసే అవకాశం ఉందని భావించవచ్చు. ఆర్టీసీ విలీనం ప్రభుత్వంలో సంపూర్ణంగా జరగలేదు. ఈ సమస్యను పరిష్కరిస్తూనే ఉచిత ప్రయాణాన్ని కూడా ప్రారంభించాల్సి ఉంది. అంతేకాకుండా త్వరలోనే రాష్ట్రవ్యాప్తంగా ఎలక్ట్రికల్ బస్సులను ప్రభుత్వం ప్రవేశపెట్టబోతోంది. వీటిని నడిపేందుకు డ్రైవర్ల శిక్షణ కోసం దాదాపు రూ.19 కోట్ల వరకు ప్రభుత్వం కేటాయించింది. ఈ పథకాన్ని మొదటగా విశాఖపట్నం నుంచే ప్రారంభిస్తామని మంత్రి తెలిపారు. ఆర్టీసీ బస్సులో ఉచితంగా ప్రయాణించేందుకు మహిళలు తమదగ్గర కొన్ని పత్రాలను తప్పనిసరిగా కలిగివుండాలి. ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఓటర్ కార్డు, రేషన్ కార్డు, కరెంటు బిల్లు, మహాశక్తి స్మార్ట్ కార్డు, అడ్రస్ ప్రూఫ్.. వీటిల్లో ఏదో ఒకటి కచ్చితంగా కలిగివుండాలి. ఈ పథకానికి సంబంధించి ప్రభుత్వం ఒక పోర్టల్ ను తయారుచేయబోతోంది. అది సిద్ధమయ్యాక మహిళలు పోర్టల్ లోకి ఎంటర్ అవ్వాలి. దరఖాస్తు ఫారాన్ని పూర్తిచేసి అవసరమైన పత్రాలను అప్ లోడ్ చేయాలి. ఈ ప్రక్రియకు సంబంధించిన విధివిధానాలను త్వరలోనే ప్రభుత్వం విడుదల చేయబోతోంది.

## కూటమి భవిష్యత్‌కు ఆ రోజే కీలకం - ఆశలు ఫలించేనా..!



అమరావతి : పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల ముహూర్తం ఖరారైంది. ఈ నెల 22 నుంచి బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నెల 23న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రవేశ పెట్టనున్నారు. వరుస గా మూడో సారి అధికారంలోకి వచ్చిన తరువాత మోదీ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న ఈ తొలి బడ్జెట్ పైన భారీ అంచనాలు ఉన్నాయి. ప్రధానంగా ఏపీ ఈ బడ్జెట్ వైపు ఆశగా చూస్తోంది. ఏపీ కూటమి ప్రభుత్వానికి ఈ బడ్జెట్ కీలకంగా మారుతోంది.

**23న కేంద్ర బడ్జెట్ :** ఈ నెల 23న కేంద్రం 2024-25 బడ్జెట్ ను పార్లమెంట్ లో ప్రవేశ పెట్టనుంది. ఎన్నికల ముందు ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ను కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశ పెట్టారు. ఇప్పుడు మిగిలిన ఎనిమిది నెలల కాలానికి పూర్తి స్థాయి బడ్జెట్ ను ప్రతిపాదించనున్నారు. ఈ సారి బడ్జెట్ పైన ఏపీ ప్రభుత్వం భారీ ఆశలు పెట్టుకుంది. ఏపీలో అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ప్రభుత్వానికి అమలు చేయాల్సిన హామీలు .. రాజధాని వంటి సవాళ్లు కేంద్రం తోడ్పాటుతోనే సాధ్యమని భావిస్తున్నారు. దీంతో, తాజాగా చంద్రబాబు ఢిల్లీ పర్యటన లోనూ పలు ప్రతిపాదనలు అందించారు.

**ఏపీ ప్రభుత్వం ఆశలు :** ఏపీలో అధికారంలోకి వచ్చిన తరువాత ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా పెన్షన్ రూ 4 వేలకు పెంచి అమలు చేస్తున్నారు. ఆర్థికంగా పరిస్థితి ఆశాజనకంగా లేకపోవటంతో ఇతర హామీల అమలు పైన ప్రభుత్వం ఆలోచించి అడుగులు వేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. రాజధాని ప్రాజెక్టుకు నిధుల సమీకరణ చేయాల్సి ఉంది. ఈ సమయంలో కేంద్రం తోడ్పాటు పైన ప్రభుత్వం ఆశలు పెట్టుకుంది. ఏపీకి సహకరిస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. కేంద్ర బడ్జెట్ కు అనుగుణంగా రాష్ట్ర బడ్జెట్ ప్రతిపాదనలు తయారు చేయాలని ఏపీ ప్రభుత్వం భావిస్తోంది.

**కేంద్ర సాయంపై నమ్మకం :** దీంతో, ఈ నెల 23న కేంద్రం ప్రతిపాదించే బడ్జెట్ అంచనాల్లో ఏపీకి సహకరించే విధంగా కేంద్ర నిర్ణయాలు ఉంటాయనే ఆశతో ఏపీలోని అధికార కూటమి నేతలు ఉన్నారు. రాష్ట్రంలోని ఆర్థిక పరిస్థితుల గురించి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో చంద్రబాబు సుదీర్ఘంగా చర్చించారు. రుణపరిమితి పెంపుతో పాటుగా గ్రాంట్ల పైన చర్చలు చేసారు. దీంతో..ఇప్పుడు కేంద్రం ప్రతిపాదించే ఈ బడ్జెట్ ద్వారా ఏపీలో ప్రభుత్వం తమ హామీల అమలు..పాలనా పరంగా కీలక నిర్ణయాల దిశగా అడుగులు వేసే అవకాశం ఉంది. దీంతో..కేంద్ర బడ్జెట్ వైపు ఏపీ ఆసక్తిగా చూస్తోంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక ROYAL JOURNALISM

# సోమవారం నుండే ఉచిత ఇసుక విధానం అమలు

రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 06 : ఉచిత ఇసుక నూతన విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలులోకి తెచ్చిందని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ప్రకటించారు. ఇసుక నూతన విధానంపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో శనివారం నిర్వహించారు. ఇసుక వనరులు ప్రజలందరికీ అందుబాటులోకి తెచ్చిందని జిల్లా కలెక్టర్ చెప్పారు. ఇసుక పాత విధానం లోభిష్ఠంగా ఉందని ప్రభుత్వం గుర్తించి ఇసుక కొరకు ప్రజలు ఇబ్బందులు పడకుండా నూతన విధానానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఉచిత ఇసుక విధానంలో ప్రజలందరికీ ఇసుకను అందుబాటులోకి తెచ్చిందన్నారు. జి సి కె ఎస్ ఏజెన్సీల నుంచి ఇసుక స్టాక్ పాయింట్లను స్వాధీనం చేసుకోవాలని ఆర్ డి వో లు, తహసిల్దార్లను ఆదేశించారు. మండల స్థాయిలో ప్రత్యేక టీములు నియమిస్తామన్నారు. ప్రజలు స్వేచ్ఛగా ఇసుక తీసుకువెళ్లడానికి ప్రభుత్వం ఆమోదించిందన్నారు. ఈనెల 8వ తేదీ సోమవారం నుంచి ఉదయం 6 గంటల నుంచి ఇసుక వినియోగదారులకు ఉచితంగా ఇవ్వనుందన్నారు. రేవుల వద్ద వాహనంలోకి ఇసుక లోడింగ్ ఖర్చు, ప్రయాణ ఖర్చులు మాత్రమే ఉంటాయని స్పష్టం చేశారు. ప్రజల కొరకు మైన్స్ అండ్ జియాలజీ వెబ్ సైట్ లో పూర్తి వివరాలు ఉంచామన్నారు. వినియోగదారులు తమ ఆధార్, ఇతర ధ్రువీకరణ పత్రాలను చూపి ఇసుక తీసుకోవచ్చన్నారు. జిల్లాలోని ఆరు ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద 72,736 మెట్రిక్ టన్నులు ఇసుక విక్రయానికి సిద్ధంగా ఉందని చెప్పారు. వినియోగదారుడి నుంచి డిజిటల్



పేమెంట్ కు మాత్రమే అనుమతి ఉంటుందని జిల్లా కలెక్టర్ వెంకట మురళి స్పష్టం చేశారు. ఒక వ్యక్తికి ఒక రోజులో కేవలం 20 టన్నులు మాత్రమే తీసుకు వెళ్ళడానికి అనుమతిస్తామన్నారు. వినియోగదారులకు ఎలాంటి సమస్యలు రాకుండా, భవన నిర్మాణదారులకు భారం లేకుండా ఉచిత ఇసుక విధానాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఇసుక నూతన విధానం అమలులోకి వచ్చినందున అక్రమాలు జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. నల్ల బజారులో ఇసుక అక్రమ విక్రయాలు అరికట్టాలన్నారు. ఎవరైనా అక్రమాలకు పాల్పడితే అధికారులు చర్యలు తీసుకోవాలని, లేకుంటే అధికారులే బాధ్యులన్నారు. ఉచిత ఇసుక విధానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఇకనుంచి ఇసుక నిరంతరం అందుబాటులో ఉంటుందనే విషయాన్ని ప్రజలకు తెలపాలన్నారు. స్టాక్ పాయింట్ల వద్ద ఫ్లెక్సీలు, బ్యానర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సచివాలయం సిబ్బందిలో ఒకరిని స్టాక్ పాయింట్ల వద్ద నియమించాలన్నారు. 24 గంటలపాటు పోలీసులు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద వాహనాలలోకి లోడింగ్ చేసినందుకు కేవలం రూ.20 లు ధరను ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రస్తుతం బాపట్ల మండలం మార్కెట్ యార్డ్ లోని ఇసుక స్టాక్ పాయింట్ లో 15వేల 450 మెట్రిక్ టన్నులు ఇసుక అందుబాటులో ఉందని ఆయన తెలిపారు. వేటపాలెం జాతీయ రహదారి వద్ద స్టాక్ పాయింట్ లో 4,053 మెట్రిక్ టన్నుల ఇసుక, అద్దంకి మండలం అనమనమూరు స్టాక్ పాయింట్ లో 10374 మెట్రిక్ టన్నులు, అద్దంకి తిమ్మాయపాలెం స్టాక్ పాయింట్ లో 5,103 మెట్రిక్ టన్నులు, మార్టూరు స్టాక్ పాయింట్ లో 2,897 మెట్రిక్ టన్నులు, కొల్లూరు మండలం జువ్వలపాలెంలో స్టాక్ పాయింట్ లో 34,859 మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో ఉందన్నారు. ఇసుక స్టాక్ పాయింట్ల వద్ద దస్త్రాలు పక్కాగా ఉండాలని సూచించారు. వాహనదారులు నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాలు విధించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు ఎస్పీ విఠలేశ్వరరావు, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, గనుల శాఖ ఏడి రాజేష్, డిపిఓ సురేష్, డిపిఓ రవికుమార్, ఆర్డీవోలు, డి.ఎస్.పిలు, తహసిల్దార్లు, తదితరులు పాల్గొన్నారు.

# జూనోసిస్ డే పై అవగాహన కార్యక్రమాలు... డాక్టర్ జులేఖ బేగం



రాయల్ జర్నలిజం, (వాల్మీకిపురం), జులై 6: వాల్మీకిపురం మండలం లోని చింతపర్తి ప్రాధమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని తాటిగుంట పల్లి, చింతపర్తిలో జూనొసిస్ (జంతువుల ద్వారా మనుష్యులు కు వ్యాప్తి చెందే వ్యాధులు) పై ప్రజలకు పి.హెచ్.సి నందు 104 సేవలలో భాగంగా అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డాక్టర్ జులేఖ బేగం మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జులై 6వ తేదీ ని ప్రపంచ జూనోసిస్ డే గా నిర్వహించుకుంటున్నాము. 1885 సం లో లూయి పాశ్చర్ అను శాస్త్రవేత్త రేబిస్ వ్యాధి తో ఉన్న బాలునికి విజయవంతంగా టీకాను వేసి అతన్ని కాపాడటం జరిగింది. అందువల్ల ప్రతీ సంవత్సరం జులై 6న జూనోసిస్ డే జరుపుకుంటున్నాము. ముఖ్యంగా ఈరోజు జంతువుల నుండి మానవులకు వ్యాప్తి చెందు వైరస్ వ్యాధులు ర్యాబిస్, స్వైన్ ఫ్లూ, బర్డ్ ఫ్లూ, మెనింజైటిస్, ఇన్ఫ్లుఎంజా మరియు బ్యాక్టీరియా వ్యాధులు ఆంత్రక్స్, బోవైన్ టి.బి, సల్మోనెల్లొసిస్, బ్రుసెల్లోసిస్, లెప్టోస్పిరోసిస్, మరియు పారసైటిక్ వ్యాధులు టీనియాసిస్, స్కేబిస్, ఆస్కారిస్, హైడ్రాటిడోసిస్, అమీబియాసిస్, సర్కోసిస్టసిస్ మొదలైనవి దాదాపు 280 రకాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ చే గుర్తించబడ్డాయి. నివారణ మరియు నియంత్రణ చర్యల్లో భాగంగా మనము పెంపుడు జంతువులకు సకాలంలో పశువుల ఆస్పత్రిలో టీకాలు వేయించాలి. నట్టల నివారణకు మందులు వేయించాలి. పశువుల కొట్టాల దగ్గర పారిశుద్యత పాటించాలి. నీటి నిల్వలు లేకుండా చూడాలి. పాల ఉత్పత్తి దారులు, వ్యవసాయ రైతులు, గొర్రెల కాపరులు, కుక్కలను ఇంటిలో పెంచుకునే వారు, జంతు ప్రదర్శన శాలలో పనిచేయు వారు, కసాయి పని చేయువారు, కోళ్ల పరిశ్రమలో పని చేయు వారు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. అనంతరం ర్యాలీ నిర్వహించారు, చింతపర్తి పశువుల ఆస్పత్రిలో 14 కుక్కలకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో సి.హెచ్.ఓ. ఇందిర, హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్ రఫీ, ఆరోగ్య పర్యవేక్షకులు సుధాకర్, భానుభి, ఎమ్.ఎల్.హెచ్.పి. పుష్ప, రమ్య, ఏ.ఎన్.ఎమ్. రెడ్డెమ్మ, ఆశాకార్యకర్తలు, మూరేవాండ్ల పల్లి వెటర్నరీ అసిస్టెంట్ మహేష్, చింతపర్తి వెటర్నరీ డాక్టర్ అనూష, అసిస్టెంట్ విజయ మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు కార్యక్రమాలు : రామచంద్ర బట్టర్.....



రాయల్ జర్నలిజం (రామసముద్రం) జులై 6 : రాయల్ జర్నలిజం.రామసముద్రం మండలం చెంబకూరులో కలిసి ఉన్న గట్టు వెంకటేశ్వరస్వామీ ఆశాడమాసం సందర్భంగా శనివారం ఉదయం స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు రామచంద్ర బట్టర్ స్వామివారికి ఆలయం శుద్ధి, పుష్పలంకరణ నిర్వహించి స్వామి వారికి అభిషేకాలు అర్చన లు నిర్వహించి మహామంగళహారతి ఇచ్చి స్వామి దర్శనం కల్పించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈవేడుకలో పాల్గొన్నా భక్తులు రామలింగారెడ్డి, అశోక్ స్వామి, చంద్రారెడ్డి, కళావతమ్మ, నాగరాజ, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటింటి కుష్టు వ్యాధి గ్రస్థుల గుర్తింపు సర్వే



రాయల్ జర్నలిజం, (రాయచోటి), జులై 6: ఇంటింటి కుష్టు వ్యాధి గ్రస్థుల గుర్తింపు సర్వే పై వైద్యాధికారులకు శిక్షణ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కొండయ్య. శనివారం జిల్లా కేంద్రంలోని రామాపురం పట్టణ ఆరోగ్య కేంద్రం లో జిల్లాలోని వివిధ పి.హెచ్.సి లు మరియు పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులకు ఒక రోజు ఇంటింటి కుష్టు వ్యాధి గుర్తింపు సర్వే పై శిక్షణ ఇవ్వడం జరిగింది అని డి.ఎమ్.హెచ్.ఓ. తెలిపారు. ఈరోజు ఉదయం 10.00గం శిక్షణ కార్యక్రమం డాక్టర్ కొండయ్య ప్రారంభించారు. శిక్షణ కార్యక్రమంలో డి.ఎఫ్.ఐ.టి. ఇండియా సెక్రెటరీ డాక్టర్ శివకుమార్ వైద్యులకు ఎల్.సి.డి.సి (లెప్రసి కేస్ డిటెక్షన్ కాంపెయిన్)పై శిక్షణ ఇచ్చారు. ఈసందర్భంగా డాక్టర్ శివకుమార్ మాట్లాడుతూ ఈనెల 18వ తేదీ నుండి ఆగస్ట్ 2వ తేదీ వరకు ఇంటింటి కుష్టు వ్యాధి సర్వే ఆశాకార్యకర్త లు మరియు ఎంపిక చేసి శిక్షణ ఇవ్వబడిన స్వచ్ఛంద సేవకులు చేస్తారని తెలిపారు.స్పర్శ లేని మచ్చులు, రాగి రంగులో ఉండును, మచ్చ పై భాగం లో వెంట్రుకలు మొలచవు నొప్పి ఉండదు. మిన, మిన మని మెరుస్తూ ఉంటాయి. శరీరంలో ఏ భాగం లో నైనా ఉండవచ్చు. ఒక మచ్చ నుండి ఐదు మచ్చలు లోపు ఉంటే పాసి బాసిల్లయి అనీ అంటారు. ఇందుకు 6 నెలలు చికిత్స ,ఒకవేళ ఐదు కంటే ఎక్కువ మచ్చలు ఉంటే మల్టీ బాసిల్లయి అనీ అంటారు. ఇందుకు ఒక సంవత్సరం పాటు మందులు క్రమం తప్పకుండా తినాలి.కుష్టు వ్యాధికి చికిత్స పూర్తిగా ఉచితం. కుష్టు వ్యాధి సర్వే లో ఆశాకార్యకర్త లు మరియు శిక్షణ పొందిన మగ వాలెంటీర్ ఒక టీమ్ గా వెళ్లి సర్వే చేస్తారని సర్వేకు ప్రజలు సహకరించాలని తెలిపారు. అనంతరం సర్వే కు సంబంధించిన ఫార్మాట్స్, డైలీ పంపవలసిన రిపోర్ట్స్ గురించి ప్రెసెంటషన్ ఇచ్చారు. ఈకార్యక్రమంలో అదనపు డి.ఏ..హెచ్.ఓ. డాక్టర్ శైలజ, డి.ఎన్.ఎమ్.ఓ. డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి, పి.ఎమ్.ఓ. రవి కుమార్, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


# జూలై 8 నుండి పేద ప్రజలకు ఇసుకను ఉచితంగా అందుబాటులో... కాయల రమణ యాదవ్

రాయల్ జర్నలిజం (శింగనమల) జూలై 06 : రాష్ట్రంలో గత ప్రభుత్వం లో వైసిపి నేతలు ఇసుక మాఫియా చేసి దోచుకున్నారు ప్రజలకు ఇసుక లేక చాలా ఇబ్బందులు పడ్డారని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన యన్ డి ఎ కూటమి అధికారంలోకి రావడంతో. ఈనెల జూలై 8 పేద ప్రజలకు ఉచిత ఇసుక అందుబాటులోకి ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం ప్రజలకు ఉచితంగా ఇసుక ఇస్తున్నాం అని జిల్లా తెదేపా నాయకులు కాయల రమణ యాదవ్ అన్నారు వారు విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తోనే సంక్షేమం, అభివృద్ధి సాధ్యం అని పేద ప్రజలకు ఇసుక ఉచితంగా ఇస్తున్న నారా చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర ప్రజలు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు రానున్న ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ అమలు చేస్తాం అని శింగనమల నియోజకవర్గం లో ఉన్న పేద



ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా తెదేపా నాయకులు కాయల రమణ యాదవ్ అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ముచ్చుకోట శివయ్య, రాముడు, నాగరాజు, ఆది, తదితరులు పాల్గొన్నారు.

# హత్యాయత్నం కేసును చేదించిన పోలీసులు



రాయల్ జర్నలిజం (వేంపల్లి) జులై 6 : శుక్రవారం వైకాపా నేత, మాజీ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ సతీష్ రెడ్డి అనుచరుడు వేంపల్లి అజయ్ కుమార్ రెడ్డి పై జరిగిన హత్యాయత్నం కేసును పోలీసులు శనివారం చేదించి దాడిలో పాల్గొన్న పదిమందిలో నలగురు ముద్దాయిలను అరెస్టు చేసినట్లు వేంపల్లి సీఐ చాంద్ బాషా వెల్లడించారు. టిడిపి వేంపల్లి మండల పరిశీలకుడు రఘునాథరెడ్డిని, రవితేజ రెడ్డిని గతంలో తిట్టినందుకు, సోషల్ మీడియా మాధ్యమాలలో వారిపై పోస్టులు పెట్టినందుకు దాడి చేసినట్లు ముద్దాయిలు ఒప్పుకున్నట్లు వెల్లడించిన సీఐ.పులివెందుల శిల్పారామం వద్ద నలుగురి ముద్దాయిలను అరెస్టు చేసిన పోలీసులు.అత్యాయత్నం చేసిన వారిలో సింహాద్రిపురం కు చెందిన గండూరు హిదాయితుల్లా, మల్లెల మహేశ్వర్, కొండాపురం మండలం డొంకుపల్లి గ్రామం కు చెందిన శివకుమార్ రెడ్డి, వేముల మండలం నల్లచెరువు పల్లెకు చెందిన రామిరెడ్డి ధనేశ్వర్ రెడ్డి.హత్యాయత్నం కేసులో ఉన్న మిగిలిన 6 మంది కోసం గాలిస్తున్నట్లు సిఐ చాంద్ బాషా పేర్కొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన శనేశ్వరస్వామి ఆలయం



రాయల్ జర్నలిజం (రామసముద్రం) జులై 6: రాయల్ జర్నలిజం.మండల కేంద్రంలో వెలిసిన శ్రీ శనేశ్వర స్వామివారికి శనివారం ఉదయం స్వామి వారికి అభిషేకలు నిర్వహించారు.పూజారి నాగార్జున స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారికి పలురకాల పుష్పలతో అలంకరణ చేసి ఆలయం ప్రాంగణం మామిడి తోరణాలు కట్టి,స్వామికి ప్రీతి మైన నల్లటి నూగులు నూనె ఒత్తులు వెలిగించి.అలాగే వచ్చిన భక్తులకు స్వామిదర్శనం కల్పించి మహామంగళ హారతి ఇచ్చి భక్తులకు పూజారి తీర్థప్రసాదాలు ఇవ్వడం జరిగింది.

# జిల్లా ఎస్.పి ,కలెక్టర్ లను మర్యాదపూర్వకంగా కలిసిన ఎం.పి తెన్నేటి కృష్ణప్రసాద్



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 06 : బాపట్ల పార్లమెంట్ సభ్యునిగా ఎన్నికైన తెన్నేటి కృష్ణప్రసాద్ శనివారం జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ను శనివారం ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పులమొక్కను అందజేశారు. అదే



విదముగా నూతనముగా జిల్లా కలెక్టర్ గా భాధ్యతలు స్వీకరించిన జె.వెంకట మురళీ ని కుడా మర్యాద పూర్వకంగా కలిశారు జిల్లా స్థాయిలోని లా అండ్ ఆర్డర్ ను గూర్చి పార్లమెంట్ స్థాయిలో పలు అంశములపై మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు.

# భారత సైన్యంలో చేరేందుకు యువకులకు అవకాశం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 06 : అగ్ని వీర్ వాయు భారత సైన్యంలోకి చేరడానికి ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు భారత వైమానిక దళం నాన్ కమిషన్ ఆఫీసర్ ఎన్ సందీప్ తెలిపారు. అగ్ని వీర్ వాయుపై అనుబంధ శాఖల అధికారులతో శనివారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. భారత సైన్యంలోకి యువకులు చేరడానికి కేంద్ర ప్రభుత్వం అవకాశం కల్పించిందని ఆయన చెప్పారు. ఈనెల 8వ తేదీ నుంచి 28వ తేదీ వరకు ఆన్ లైన్ ద్వారా దరఖాస్తులు చేసుకోవచ్చన్నారు. 2004 జూలై మూడు నుంచి 2008 జనవరి 3వ తేదీ మధ్యలో జన్మించిన వారే అర్హులన్నారు. భారత సైన్యంలో చేరాలనుకునే యువకులు " https://agnipathvayu.cdac.in " వెబ్ సైట్ లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అక్టోబర్ 18వ తేదీన రాత పరీక్ష ఉంటుందన్నారు. పూర్తి వివరాలు వెబ్



సైట్ లో పొందవచ్చన్నారు. బాపట్ల జిల్లాలోని 149 కళాశాలలో యువతకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. నాలుగు సంవత్సరాల పాటు సైన్యంలో పనిచేయడం ద్వారా కలిగే ప్రయోజనాలను యువతకు వివరించాలన్నారు. ఈ సమావేశంలో ఇంటర్మీడియట్ బోర్డు ఆర్ఐఓ ఎర్రయ్య, ఎస్సి సంక్షేమ సాధికారిత అధికారి రాజదిబోరా, కలెక్టరేట్ బి-సెక్షన్ పర్యవేక్షకులు మల్లీశ్వరి, అనుబంధశాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గంలో పూర్వ వైభవాన్ని తీసుకొస్తా - శాసన సభ్యులు నల్లారి.!

## కిషోర్ కుమార్ రెడ్డి రాకతో జన జాతరను తలపించిన గుఱ్ఱంకొండ.!



రాయల్ జర్నలిజం (గుర్రంకొండ) జులై 6: ఇంతటి ఘన విజయాన్ని అందించి ఆదరించిన అందరికి అభివాదం చేసిన నల్లారి. ప్రతిపక్షాలకు ప్రజలతో పని ముగిసింది గన్ మేన్లతో పని పడింది.! అన్నమయ్య జిల్లా : గుఱ్ఱం కొండ వైసీపీ ప్రభుత్వంలో జరిగిన అవకతవకలుపై చర్యలు తీసుకొంటూ, నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీ కారం చుట్టి, పూర్వ వైభవాన్ని తీసుకొస్తానని, తెలుగుదేశం పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు. ఆయన శాసన సభ్యులు గా ప్రమాణ స్వీకారం చేసిన తొలి సారి శనివారం గుఱ్ఱం కొండ మండలంలో పర్యటించారు. పట్టణంలోని మార్కెట్ యార్డ్ దగ్గర స్వర్గీయ నల్లారి అమరనాదరెడ్డి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కిషోర్ కుమార్ రెడ్డి రాకతో టీడీపీ, బీజేపీ, జనసేన కార్యకర్తలు, నాయకులు అభిమానులు పెద్దఎత్తున స్వాగతం పలికి ఇందిరమ్మ కాలనీ వరకు భారీ ర్యాలీ చేపట్టారు. ఇంతటి ఘన విజయాన్ని అందించి ఆదరించిన వారందరికి అభివాదం తెలుపుతూ మీ ఆదరాభిమానాలు వెలకట్ట లేనివని కూటమి శ్రేణులతో ఇందిరమ్మ కాలనీ సమీపంలో సమావేశంలో వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ గత ఐదేళ్లుగా జగన్ రెడ్డి ప్రభుత్వంలో భూదందాలు, అక్రమ కట్టడాలు, దౌర్జన్యాలు, అక్రమ కేసులు వ్యక్తిగత కక్షలు, తప్ప మరేమీ కనిపించలేదని విమర్శించారు. అందుకే రాష్ట్రంలో ప్రజలు తిరుగులేని తీర్పు నిచ్చారని అన్నారు. ఇప్పుడు ప్రతిపక్ష నాయకులకు ప్రజలతో పని ముగిసింది కేవలం గన్ మెన్ లతో పని పడిందని, కనీసం తమ నియోజకవర్గాల్లో పర్యటించే అర్హత కోల్పోయారని అన్నారు. కూటమి అభ్యర్థుల సంక్షేమం నియోజకవర్గ అభివృద్ధి దిశగా ముందుకు పోతామని అన్నారు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పలు సమస్యలు తమ దృష్టికి రావడంతో అందరికి సానుకూలంగా స్పందించి ప్రతి సమస్యకు పరిష్కార మార్గం చూపిస్తానని తెలియ జేశారు. గ్రామాల్లో, పట్టణాల్లో తొందరపడి ఎలాంటి నిర్ణయాలు తీసుకోకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. అందరికి అండగా ఉండి ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తానని అన్నారు. అందరూ సమన్వయం పాటించాలని సూచించారు. మండల శాఖ అధికారులతో సమావేశ మయ్యారు. జగన్ రెడ్డి ప్రభుత్వంలో ఎన్నో వత్తిళ్లకు లోనయ్యారని నాకు తెలుసు కానీ ఇప్పటికైనా ప్రజల కోసం పని చేసి ప్రజా సమస్యలు పరిష్కరించి అందరికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ, బిజెపి, జనసేన బెజవాడ దినేష్ శ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, నల్లారి అభిమానులు పాల్గొన్నారు.

# బాపట్ల శాసన సభ్యునికి రాజత రాముడిని, గదను బహుకరించిన బులియన్ సంఘం



రాయల్ జర్నలిజం ( బాపట్ల ) జూలై 06 : స్థానిక శాసన సభకు తొలిసారి శాసన సభ్యునిగా ఎన్నికైన వేగేశన నరేంద్ర వర్మ ను బాపట్ల బులియన్ జ్యూయలర్స్ , పాన్ బ్రోకర్స్ అసోసియేషన్ సభ్యులు శనివారం పట్టణంలోని గౌతమ్ గ్రాండ్ హొటల్ నందు సన్మాన సభ ఏర్పాటుచేశారు. బాపట్ల జిల్లా జ్యూయలరీ జాయింట్ సెక్రెటరీ పండిటి ప్రద్యుమ్న కుమార్ ఆధ్వర్యంలో రాములవారి వెండి ప్రతిమను ఆయనకు బహుమతిగా అందజేశారు. అనతరం అసోసియేషన్ సభ్యులు వెండి గద ను బహుకరించి దుస్సాలువాలతో ఎంతో ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమునందు జనసేన సమన్వయకర్త నామన శివన్నారాయణ, బీజేపీ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ లక్ష్మీనారాయణ, మరికొందరు బులియన్ వ్యాపారులు పాల్గొన్నారు.

# జూనోసిస్ డే పై విద్యార్థులకు అవగాహన - డి.పి.ఎమ్.ఓ.డాక్టర్ రియాజ్ బేగ్

రాయల్ జర్నలిజం (రాయచోటి) జులై 6: జిల్లా కేంద్రం రాయచోటి మునిసిపాలిటీ పరిధిలోని మాసాపేట లో గల ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ బాలికల గిరిజన గురుకుల పాఠశాలలో అన్నమయ్య జిల్లా జాతీయ ఆరోగ్య మిష న్ పర్యవేక్షణ అధికారి (డి.పి.ఎమ్.ఓ) డాక్టర్ రియాజ్ బేగ్ మరియు పారామెడికల్ బృందం ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు కు జంతువుల ద్వారా మనుష్యులు కు వ్యాప్తి చెందు వ్యాధులు మరియు నివరన, నియంత్రణ చర్యలు పై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా డి.పి.ఎమ్.ఓ. డాక్టర్ రియాజ్ బేగ్ మాట్లాడుతూ ప్రతీ సంవత్సరం జులై 6వ తేదీ ని ప్రపంచ జూనోసిస్ డే గా నిర్వహించుకుంటున్నాము. 1885 సం లో లూయి పాశ్చర్ అను శాస్త్రవేత్త రేబిస్ వ్యాధి తో ఉన్న బాలునికి విజయవంతంగా టీకాను వేసి అతన్ని కాపాడటం జరిగింది . అందువల్ల ప్రతీ సంవత్సరం జులై 6న జూనోసిస్ డే జరుపుకుంటున్నాము. ముఖ్యంగా ఈరోజు జంతువుల నుండి మానవులకు వ్యాప్తి చెందువైరస్ వ్యాధులు ర్యాబిస్, స్వైన్ ఫ్లూ, బర్డ్ ఫ్లూ, మెనింజైటిస్, ఇన్ఫ్లుఎంజా మరియు బ్యాక్టీరియా వ్యాధులు ఆంథ్రక్స్, బోవైన్ టి.బి., సల్మోనెల్లోసిస్, బ్రుసెల్లోసిస్, లెప్టోస్పిరోసిస్ మరియు పారసైటిక్ వ్యాధులు టీనియాసిస్, స్కేబిస్, ఆస్కారిస్, హైడ్రాటిడోసిస్, అమీబియాసిస్, సర్కోసిస్టసిస్ మొదలైనవి దాదాపు 280 రకాలు ప్రపంచ ఆరోగ్య సంస్థ చే గుర్తించబడ్డాయి. నివారణ మరియు నియంత్రణ చర్యల్లో భాగంగా మనము పెంపుడు జంతువులకు సకాలంలో పశువుల ఆస్పత్రిలో టీకాలు వేయించాలి. నట్టల నివారణకు మందులు వేయించాలి. పశువుల కొట్టాల దగ్గర పారిశుద్యత పాటించాలి. నీటి నిల్వలు లేకుండా చూడాలి. పాల ఉత్పత్తి దారులు, వ్యవసాయ రైతులు, గొర్రెల కాపరులు, కుక్కలను ఇంటిలో పెంచుకునే వారు, జంతు ప్రదర్శన శాలలో పనిచేయు వారు, కసాయి పని చేయువారు, కోళ్ల పరిశ్రమలో పని చేయు వారు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలి. మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలి. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్ బలరామరాజు, ఈపీడేమోలోజిస్ట్



వెంకటేష్, ఎమ్.పి.హెచ్.ఈ.ఓ. శివారెడ్డి, పర్యవేక్షకులు పెంచలయ్య, గురుకుల కళాశాల ప్రిన్సిపాల్ మరియు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# కొండావాండ్ల పల్లె వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

## అక్కడికక్కడే నలుగురు మృతి



రాయల్ జర్నలిజం (రామాపురం) జూలై 6: బాధిత కుటుంబాలకు తన సొంత నిధులతో మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్ట్ ద్వారా 100000/-రూపాయల ఆర్థిక సాయం అందించిన రవాణా యువజన క్రీడ శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గవర్నమెంట్ హాస్పిటల్లో ఉన్న భౌతిక కాయాలను సందర్శించి నివాళులర్పించిన మంత్రి మండిపల్లిబాధిత కుటుంబాలకు 25000/- రూపాయల చొప్పున నాలుగు కుటుంబాలకు 100000/-రూపాయలు తక్షణ సాయం అందించిన మంత్రి మండిపల్లి అన్నమయ్య జిల్లాలో రాయచోటి నియోజకవర్గం రామాపురం మండలం కొండావాండ్లపల్లి దగ్గర జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో అక్కడికక్కడే నలుగురు మృతి చెందారు ఈ విషయం తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే గడికోట ద్వారకనాథరెడ్డి రోడ్డు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు రోడ్డు ప్రమాదానికి గల కారణాలను మంత్రి సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు... ప్రభుత్వం తరఫునుంచి సహాయం అందిస్తానని బాధ్యత కుటుంబాలకు హామీ ఇచ్చారు.

# ప్రపంచ జనాభా దినోత్సవ నిర్వహణపై వైద్యులుకు శిక్షణ

## డి.ఎమ్.హెచ్.ఓ.డాక్టర్ కొండయ్య



రాయల్ జర్నలిజం, (రాయచోటి), జులై 6: జిల్లా కేంద్రంలోని రామాపురం యూ.పి.హెచ్.సి.నందు జిల్లా వైద్య మరియు ఆరోగ్యఅధికారి డా. కొండయ్య గారి ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవం ( జులై 11న) పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాలు వైద్యధికారుల కు సెన్సిట్సిషన్ శిక్షణ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము ఒక థీమ్ ప్రకారం అవగాహనా కార్యక్రమంలు నిర్వహించడం జరుగుతుంది, ఈ సంవత్సరమ్ థీమ్ "తల్లి మరియు బిడ్డ శ్రేయస్సు కోసం సరైన సమయంలో గర్భధారణ మరియు బిడ్డ కు బిడ్డకు మధ్య అంతరం" ప్రపంచ జనాభా లో భరత్ జనాభా ప్రధమ స్థానం లో ఉంది, దేశం లో ఉన్న వనరులు తో పోల్చుకుంటే జనాభా ఉండడం వలన జనాభా నియంత్రణ ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. ముఖ్యంగా కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులు పి.పి.ఐ. యూ.సి.డి, కాపర్ టి, ఛాయా మరియు, నోటి మాత్రలు, అంతర ఇంజక్షన్లు మొదలగు పద్ధతులను పాటించి, వివాహానంతరం, బిడ్డకు బిడ్డకు మధ్య అంతరం పాటించినట్లు వీటిపై దంపతులకు అవగాహన కల్పించి వారిని ప్రోత్సహించాలని అన్నారు. దేవ శిరోమణి డిప్యూటీ డెమో మాట్లాడుతూ జనాభా నియంత్రణ-వివాహ వయస్సు (స్త్రీ 21 పురుషుడు 25 ) గురించి బాల్యవివాహాల వలన బిడ్డలఆరోగ్యంనికీ హానికరమని, చిన్న వయసులో వివాహమైన వారికి, గర్భం దాల్చిన వారికి, బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం పాటించని వారికి, హీనత బరువు తక్కువ పిల్లలు, నెలలు ఉండని పిల్లలు, కాన్పు సమయంలో తల్లికి వచ్చు సమస్యలు మొదలగు సమస్యలు ఏర్పడవచ్చును. టీనేజ్ గర్భధారణ జిల్లాలో రాజంపేట, రాయచోటి డివిజన్స్ నందు ఎక్కువగా ఉన్నది. బాల్యవివాహాలను మరియు టీనేజ్ ప్రెగ్నెన్సీ ని తల్లి బిడ్డల ఆరోగ్యం పెంపొందించడానికి మరియు భారతదేశ అభ్యున్నదయానికి అందించాలని ప్రభుత్వాసుపత్రులు వైద్యాధికారులు మరియు వైద్య సిబ్బంది అవగాహన కల్పించి అర్హులైన దంపతులను కుటుంబ నియంత్రణ పద్ధతులను పాటించుటకు ప్రోత్సహించాలని ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా కోరడమైనది. కుటుంబ నియంత్రణ పద్ధతులు ప్రోత్సహించిన వారికి,చేసుకున్నవారికి,చేసిన వారికి బహుమతులు ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ శివకుమార్ డఫిట్, చెన్నై, జిల్లాలోని వైద్యాధికారులు జిల్లా గణాంక అధికారి, డాక్టర్ విష్ణు డి.ఎన్.ఎమ్.ఓ, డాక్టర్ శైలజ అదనపు డి.ఎమ్.హెచ్.ఓ, మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# కడప-బెంగళూరు రైల్వేలైన్ పనులు చేపట్టండి

## వెనుకబడిన రాయలసీమ అభివృద్ధికి కృషిచేయండి!!

## వైయస్ రాజశేఖరరెడ్డి ఆశయాన్ని నెరవేర్చాండి!!!:

## యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి



రాయల్ జర్నలిజం(రాయచోటి) జులై 6: వెనుకబడిన రాయలసీమ ప్రాంతం సమగ్రాభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం 2008-09లో మంజూరు చేసిన కడప-బెంగళూరు నూతన రైల్వేమార్గం పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి శనివారం ఒక ప్రకటన ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు. ఆ ప్రకటనలో రైల్వే లైన్లు వెనుకబడిన రాయలసీమ సమగ్రాభివృద్ధికి ఎంతో అవసర మని, 50 శాతం నిధులు కేంద్రం, 50 శాతం నిధులు రాష్ట్రం భరించే షరతులతో ఈ ప్రాజెక్టు మంజూరైందని ఆయన తెలిపారు. కడప నుంచి పెండ్లిమర్రి వరకు 21 కిలోమీటర్లు రైల్వే లైన్ పూర్తయిందని ఆయన తెలిపారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర వాటా నిధులు ఇవ్వని కారణంగా రైల్వేశాఖ పనులు నిలిపివేసిందనిపేర్కొన్నారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన చంద్రబాబు ప్రభుత్వం తన వాటాగా ఇవ్వాల్సిన నిధులు వెంటనే విడుదల చేసి పనులు తిరిగి ప్రారంభం అయ్యేటట్లు చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేసారు.కడప-రాయచోటి-మదనపల్లె-బెంగుళూరు రైల్వే లైన్ ద్వారా లబ్ధి పొందగల ప్రాంతంలోని ప్రజలు, ప్రజా సంఘాలు, ప్రజా ప్రతినిధులు, రాయలసీమ అభివృద్ధికి కలిసి వచ్చే పార్టీలన్నింటినీ కలుపుకొని భారీ ఎత్తున రైలు మార్గం కొరకు ధర్నాలు, దీక్షలు చేయడానికి ప్రజలు ఉద్యమానికి సంసిద్ధం కావాలని, వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయం నెరవేర్చాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# పశుసంక్రమిత వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలి: కలెక్టర్

భీమవరం,జులై 6 (రాయల్ జర్నలిజం): పశుసంక్రమిత వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, తప్పక వ్యాక్సినేషన్ చేయించాల ని జిల్లా కలెక్టర్ సి.నాగరాణి తెలిపారు. శనివారం ప్రపంచ పశు సంక్రమిక వ్యాధుల నివారణ దినం (ప్రపంచ జునోసిస్ దినోత్సవం) సందర్భంగా భీమవరం పశువుల ఆసుపత్రి నందు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ సి.నాగరాణి, భీమవరం శానసనభ్యులు పులపర్తి రామాంజనేయులుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సి.నాగరాణి మాట్లాడుతూ ప్రతి ఏటా జూలై 6న ప్రపంచ జునోసిస్ దినోత్సవంగా పాటిస్తున్నామన్నారు. 1885 జూలై 6 న లూయిా పాశ్చర్ అనే శాస్త్ర వేత మొదటి సారిగా పిచ్చి కుక్క కాటుకు గురైన 9 ఏళ్ళ బాబుకి రేబిస్ వ్యాధి రాకుండా తనుకనుగొన్న వ్యాధినిరోధక టీకాలను విజయవంతముగా అందించడం జరిగిందన్నారు. దీనికి చిహ్నంగా జులై 6 పశు సంక్రమిక వ్యాధుల నివారణ దినం (జూనోసిస్ డే) గా పాటిస్తున్నామ న్నారు. మన చుట్టూ మనతో పాటు మసలే పశు పక్ష్యాదులు జంతువుల వల్ల మేలుతో పాటు ప్రమాదం కూడా పొంచి ఉందన్నారు. మన ఇంట్లో మనతో పాటు ఉండే కుక్క పిల్ల గాని మనకు తెలియకుండా తిరిగే ఎలుకవల్ల గాని మన రక్తని సైలెంట్ గా పిల్చే దోమ వల్ల గాని, పాలు ఇచ్చే గేదేల వల్లగాని, పౌష్టికా ఆహారం అందించే కోడి వల్ల గాని ప్రమాదం రావచ్చు అన్నారు. ఇటువంటి పలురకాల పశువులు, జంతువులు, కీటకాల వల్ల సుమారు 150 కి పైగా వ్యాధులు వస్తాయన్నారు. ఇందులో ప్రాణాపాయం కలిగించే వ్యాధులు ఉన్నయని, ఆ వ్యాధులు ఎమిటో ఎలా సంక్రమిస్తాయో, అవి రాకుండా మనం ఏమి చెయ్యాలో ప్రతి ఒక్కరు అవగాహన పొందాలన్నా రు. ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం ఈ వ్యాధుల వలన సుమారు



60,000 వేల మంది సంవత్సరానికి మన దేశంలో మరణినిస్తునారన్నారు. కోడి, పంది, కుక్క ఆవు,గేదె, జింక, గొర్రెలు, ఎలుక తదితర జంతువుల నుండి వ్యాధుల సంక్రమించడం జరుగుతుందన్నారు. వ్యాధికారక క్రిములున్న పశు పక్ష్యాదులు సన్నిహితంగా మెలగడం, మల ముత్రాలు వల్ల మంచి నీటివనరులు కలుషితమవడం, పాలు, మాంసం, గుడ్లు, చేపలు మొదలగువాటిని సరియైన ఉష్ణోగ్రత వద్ద సరియైన పద్ధతిలో ఉడికించక పోవడం వంటివి వ్యాధుల సంక్రమించేందుకు కారణాలుగా ఉంటాయన్నారు. వీటి నివారణకు పెంపుడు కుక్కలకు ఏ.ఆర్.వి వాక్సిన్ వేయించడం, పశు పోషకులు వాటి మల ముత్రాలు ఎప్పటికప్పుడు నిల్వ లేకుండా శుభ్రం చేయడం, పాలు, మాంసం, గుడ్లు మొదలగు ఆహారపదర్థాలు 70 %జ% వద్ద 10 ని పై గా ఉడికించడం, పచ్చిపాలు త్రాగకుండా వుండటం, పెంపుడు కుక్కలను జంతువులను ఇంటి లోపల వంట గదులలో తిరగకుండా ఉంచడం, వర్షకలంలో పశువుల మల ముత్రాలు భుగార్భాజలలు కలుషితం చేసే అవకాశం ఉంది కాబట్టి నీటిని కాచి వడపోసి త్రాగదం, కుక్కలు కరిస్తే వెంటనే ఆ ప్రదేశాని సబ్బు తో కడిగి వైద్యుని సంప్రదించడం, కోళ్ళు, పెంపుడు కుక్కలతో సన్నిహితంగా మేలగకుండా వుండటం, వ్యాధులు సంక్రమించిన జంతువులను పట్టుకునేటప్పుడు గ్లోవ్స్ ను ఉపయోగించడం వంటి జాగ్రత్తలను తప్పక పాటించాలన్నారు.స్థానిక శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు మాట్లాడుతూ యజమానులు పెంపుడు జంతువులను బయటకు వదలకుండా ఇంటి వద్ద జాగ్రత్తగా ఉండేలా చూసుకోవాలన్నారు. పెంపకంతో పాటు అప్రమత్తత ఎంతో అవసరమని అన్నారు. అభిమానంతో పెంచుకునే కుక్కల నుంచి ర్యాబిస్, గజ్జి వంటి వ్యాధులు రాకుండా వ్యాక్సిన్ ను వేయించాలని ఆయన అన్నారు. గేదెలు, ఆవులు,గొర్రెలు, మేకలు, నుండి కూడా ఆంత్రాక్స్ వంటి ప్రాణాంతక వ్యాధులు సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున రైతులు వాటికి కూడా వ్యాక్సిన్లు వేయించాలని అన్నారు. పశువుల నుండి మనుషలకు వ్యాధులు సోకకుండా ఎప్పటికప్పుడు మనం పెంచుకునే జంతువులను ఆరోగ్యంతో ఉండేలా చూసుకోవాలని అన్నారు. వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే పశువుల వైద్యులలకు చూపించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమం చివరిగా జిల్లా జంతు సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థు లకు నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలలో గెలుపొందిన విజేతలకు శాసనసభ్యులు పులపర్తి రామాంజనేయులు చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు, మెమొంటోలను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి డా.కె. మురళీకృష్ణ, డిఎంహెచ్వో డా.డి.మహేశ్వరరావు, భీమవరం మున్సిపల్ కమిషనర్ శ్యామల, జిల్లా జంతు సంక్షేమ సంఘం అధ్యక్షులు సుంకర దాసు , సభ్యులు చెరుకువాడ రంగసాయి, నరహరిశెట్టి కృష్ణ, పశు సంవర్ధక శాఖ వైద్యులు, సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

# అమిత్ షా, జీ కిషన్ రెడ్డికి ఊరట



హైదరాబాద్ : హైదరాబాద్‌లో నమోదైన కేసుల నుంచి కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా, గనుల శాఖ మంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్రశాఖ అధ్యక్షుడు జీ కిషన్ రెడ్డికి ఊరట లభించింది.గతంలో నమోదు చేసిన కేసుల జాబితాలో నుంచి పోలీసులు వారిద్దరి పేర్లను తొలగించారు.లోక్‌సభ ఎన్నికల ప్రచార సమయంలో అమిత్ షా, జీ కిషన్ రెడ్డిపై ఈ కేసులు నమోదయ్యాయి. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించినట్లు ఆరోపణలను ఎదుర్కొన్నారు వారిద్దరూ అప్పట్లో. కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు హైదరాబాద్ పాతబస్తీలోని మొఘల్‌పురా పోలీసులు కేసు పెట్టారు.వారితో పాటు బీజేపీకే చెందిన గోషా మహల్ శాసన సభ్యుడు టీ రాజా సింగ్, హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గం అభ్యర్థి మాధవీలతపైనా ఈ కేసులు నమోదయ్యాయి. మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనలను ఉల్లంఘించినట్లు కాంగ్రెస్ నాయకులు ఫిర్యాదు చేశారు. దీనితో మొఘల్‌పురా పోలీసులు వారందరిపైనా ఐపీసీలోని సెక్షన్ 188 కింద బుక్ చేశారు.తాజాగా అమిత్ షా, జీ కిషన్ రెడ్డి పేర్లను ఈ జాబితా నుంచి తొలగించారు. ఎన్నికల అనంతరం వారిద్దరూ కూడా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కేబినెట్‌లో కీలక శాఖలను పర్యవేక్షిస్తోన్న క్రమంలో విచారణ నుంచి వారికి మినహాయింపు ఇచ్చారు. జాబితా నుంచి పేర్లను డిలేట్ చేశారు.మాధవీలత, టీ రాజా సింగ్.. ఎంసీసీ ఉల్లంఘన కేసులో విచారణకు హాజరు కావాల్సి ఉంటుంది. 8వ అదనపు చీఫ్ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టు.. దీనిపై విచారణ జరుపుతోంది. అమిత్ షా, కిషన్ రెడ్డి మినహా మిగిలిన ఇద్దరు మాధవీలత, టీ రాజా సింగ్ విచారణను ఎదుర్కొంటారు.ఆ ఎన్నికల్లో మాధవీలత ఓటమి పాలయ్యారు. తన సమీప ప్రత్యర్థి, అఖిల భారత మజ్లిస్-ఇ- ఇత్తెహాదుల్ ముస్లిమీన్ అభ్యర్థి అసదుద్దీన్ ఒవైసీ చేతిలో మట్టికరిచారు. మూడున్నర లక్షలకు పైగా ఓట్ల తేడాతో ఒవైసీ గెలిచారు. ఇంత భారీ మెజారిటీ రావడం ఒవైసీకి ఇదే తొలిసారి కూడా.

# ఏపీకి శుభవార్త వినిపించిన బంగాళాఖాతం

అమరావతి : నైరుతి రుతుపవనాలు ఏపీలోకి ప్రవేశించినప్పటికీ అనుకున్న స్థాయిలో జూన్ నెల వర్షపాతం నమోదవలేదు. చాలా ప్రాంతాల్లో అతి తక్కువ వర్షపాతం నమోదైంది. వాతావరణం వేసవికాలంలా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.ఇటువంటి తరుణంలో రాష్ట్రానికి వాతావరణ శాఖ శుభవార్త వినిపించింది. గుజరాత్-కర్ణాటక తీరం వెంబడి విస్తరించిన ఉపరితల ఆవర్తన ద్రోణి ప్రభావంతో ఉత్తర కోస్తా జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని, దక్షిణ కోస్తా జిల్లాలతోపాటు రాయలసీమ ప్రాంతాల్లో తేలికపాటి జల్లులు పడతాయని వెల్లడించింది. తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోంది.

**బలమైన ఈదురు గాలులు :** దీని ప్రభావంతో ఏలూరు, తూర్పుగోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో సాధారణ వర్షపాతం నమోదవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఇదే సమయంలో రాష్ట్రంలోని పలు జిల్లాల్లో గంటకు 30 కిలోమీటర్ల నుంచి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన గాలులు వీస్తాయని, పిడుగుల పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు చెప్పారు.అనకాపల్లి, కాకినాడ, పశ్చిమ గోదావరి, కృష్ణా, ఎన్టీఆర్, శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, తిరుపతి, కర్నూలు, నంద్యాల, శ్రీ సత్యసాయి, కడప, అన్నమయ్య, గుంటూరు,



బాపట్ల, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులు పడటంతోపాటు తేలికపాటి వానలు పడతాయి. ఈరోజు రాత్రికి తిరుపతిలో భారీ వర్షాలకు అవకాశం ఉంది. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ అధికారులు సూచించారు.

**తెలంగాణలో కూడా.. :** తెలంగాణలో వర్షాలు కురుస్తున్నాయి. రేపు (ఆదివారం) నాగర్‌కర్నూల్, వనపర్తి, సూర్యాపేట, నల్గొండ, ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో ఆది, సోమవారాలు రెండురోజులు భారీ వర్షాలు కురవనున్నాయి. ఎనిమిదో తేదీ సోమవారం మంచిర్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, మహబూబాబాద్, వరంగల్, హనుమకొండ, జనగామ, ములుగు జిల్లాల్లో వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది.

# ఇటు ఐప్యాక్ ప్యాకప్ - అటు రాబిన్ టీంకు కీలక బాధ్యతలు..!




అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు మరో కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎన్నికల వ్యూహకర్త రాబిన్ శర్మ బృందాన్ని కొనసాగించాలని నిర్ణయించారు. భవిష్యత్తులో పార్టీ బలోపేతానికి ఈ బృందం సేవలు వినియోగించు కోవాలని డిసైడ్ అయ్యారు.అదే సమయంలో జగన్కు రాజకీయంగా సేవలందించిన ఐపాక్ టీం రాష్ట్రం నుంచి ప్యాక్ అప్ అయింది. రాబిన్ శర్మ టీం కి చంద్రబాబు కొత్త ఎస్సైన్మెంట్ అప్పగించారు. దీంతో, స్ట్రా వ్యవహారాల్లో ఇక ఈ టీం కీలకం కానుంది.

**టీడీపీకి సేవల కొనసాగింపు :** ఎన్నికల్లో టిడిపి విజయానికి పనిచేసిన రాబిన్ శర్మ టీం ను కొనసాగిస్తూ చంద్రబాబు నిర్ణయించారు. తెలుగుదేశం ప్రతిపక్షంలో ఉండగా రాబిన్ శర్మ బృందం పార్టీకి ఎన్నికల వ్యూహకర్తగా బాధ్యతలు చేపట్టింది. గతంలో ప్రశాంత్ కిషోర్ బృందంలో పనిచేసిన రాబిన్ తర్వాత సొంతంగా షో టైం గ్రూప్ సంస్థను నెలకొల్పారు. ఈ సంస్థ టిడిపి ప్రతిపక్షంలో ఉన్న సమయంలో పని చేయటం మొదలు పెట్టింది. ఏపీలో టీడీపీ విజయంతో త్వరలో జరిగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో సేవలందించేందుకు సీఎం షిండే నాయకత్వంలోని శివసేన షో టైం కన్సల్టేషన్ ఎంపిక చేసుకుంది. దీంతో రాబిన్ శర్మ తన టీం తో ముంబైకి వెళ్లిపోయారు. అక్కడ పని మొదలు పెట్టారు.

**క్షేత్ర స్థాయి నివేదికలు :** ఇదే బృందంలో కీలక బాధ్యత నిర్వహిస్తున్న శంతన్ మాత్రం ఏపీలో కొనసాగుతున్నారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా రాజకీయపరమైన విధుల కోసం ఈ బృందాన్ని వినియోగించుకోవాలని టిడిపి నిర్ణయించింది. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబుతో ఈ బృందం సమావేశమైంది. తాను ఈ టీం నుంచి రానున్న రోజుల్లో ఏం కోరుకుంటున్నది చంద్రబాబు స్పష్టం చేశారు. అందులో భాగంగా ఈ బృందం క్షేత్రస్థాయిలో టిడిపి పనితీరు పైన దృష్టి పెడుతుంది. పార్టీ పరంగా ఎదురయ్యే సమస్యల పరిష్కారానికి సూచన చేస్తుంది. పార్టీ బలోపేతానికి ప్రణాళిక రూపొందిస్తుంది.

**ఐప్యాక్ టీం ప్యాకప్ :** ప్రభుత్వ పథకాల అమలుపై ప్రజాభిప్రాయం తెలుసుకొని నివేదిస్తుంది. ప్రజాభిప్రాయ అధ్యయన నివేదికనలో ఎప్పటికప్పుడు పార్టీకి అందిస్తుంది. 2019లో జగన్ అధికారంలోకి రావటానికి సహకరించిన ప్రశాంత్ కిషోర్ నాయకత్వంలోని ఐప్యాక్ టీం తరువాతి కాలంలో రుషిరాజ్ సింగ్ నాయకత్వంలో వైసీపీ కోసం పని చేసింది. తాజా ఎన్నికల్లో వైసీపీ ఘోర పరాజయం తరువాత ఆ టీం మొత్తం రాష్ట్రం నుంచి వెళ్లిపోయింది. ప్రస్తుతం వైసీపీ రాజకీయంగా ఎవరితోనూ కొత్త ఒప్పందాలు చేసుకోలేదు. గత అయిదేళ్ల కాలంలో జగన్ కు ఐప్యాక్ అందించిన సేవల తరహాలోనే ఇప్పుడు శంతన్ టీం టీడీపీకి పని చేయనుంది.

# పెన్షన్ల ప్రక్షాళన దిశగా కూటమి సర్కార్? వీటిపైనే ఫోకస్..!

అమరావతి : ఏపీలో కూటమి సర్కార్ ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కింద ఈ నెల 1వ తేదీన ఠంచనుగా లబ్దిదారులకు ఇంటి వద్దే పెన్షన్ పంపిణీ చేసింది. అంతే కాదు సచివాలయ సిబ్బందితో పెన్షన్ల పంపిణీ చేసి వాలంటీర్లు లేకుండా ఈ ప్రక్రియ అసాధ్యం అన్న భ్రమల్ని కూడా పటాపంచలు చేసింది.ఇప్పుడు ఇదే జోష్ లో మరో కీలక నిర్ణయం దిశగా అడుగులేస్తోంది. ఈ మేరకు ఇప్పటికే అంతర్గతంగా సంకేతాలు పంపుతున్నట్లు తెలుస్తోంది.రాష్ట్రంలో ప్రస్తుతం 65 లక్షలకు పైగా పెన్షన్లు తీసుకుంటున్నారు. వీరిలో వృద్ధాప్య పెన్షన్లతో పాటు వితంతు, దివ్యాంగుల, ఇతర పెన్షన్లు ఉన్నాయి. గత వైసీపీ సర్కార్ వీరిలో అనర్హులకు కూడా అవకాశం ఇచ్చింది. దీంతో వీరిని గుర్తించి తొలగించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. రాష్ట్రంలో పంపిణీ అవుతున్న పెన్షన్లలో పలువురు నకిలీ లబ్దిదారులు కూడా తీసుకుంటున్నట్లు ప్రభుత్వానికి సమాచారం ఉంది. దాదాపు 2.5 లక్షల మంది ఇలా నకిలీ లబ్దిదారులు ఉన్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా ఆధార్ కార్డులో వయస్సు మార్చుకుని వృద్ధాప్య పెన్షన్లు తీసుకోవడం, దివ్యాంగులు కాకపోయినా నకిలీ ధృవపత్రాలతో



తీసుకోవడం, ఒంటరి మహిళ కాకపోయినా వితంతు పెన్షన్లు తీసుకోవడం వంటి అక్రమాలు చోటు చేసుకుంటున్నట్లు ప్రభుత్వ వర్గాలు గుర్తించాయి. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగులు సైతం సామాజిక పింఛన్లు తీసుకుంటున్నట్లు ఫిర్యాదులు అందినట్లు తెలుస్తోంది. ఈ ఫిర్యాదులను రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిన వెంటనే విచారణ జరిపేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. ఇది పూర్తయితే నకిలీల ఏరివేత ప్రారంభం కానుంది.

# భారత్‌లో బ్రెయిన్-ఈటింగ్ డిసీజ్ కలకలం.. ఇప్పటి వరకు 22 మంది మృతి




అమరావతి : భారత్‌లో బ్రెయిన్ ఈటింగ్ డిసీజ్ కలకలం రేగింది. మెదడును తినే అమీబా డేంజర్ బెల్స్ మోగిస్తోంది. తాజాగా ఈ వ్యాధి సోకిన కేరళలోని కోజికోడ్‌కు చెందిన 14 ఏళ్ల మృదుల్ ప్రాణాలు కోల్పోయాడు.ఒక చిన్నపాటి చెరువులో స్నానానికి దిగిన అనంతరం అతనికి ఈ వ్యాధి సోకింది. ఈ వ్యాధిని అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్ (పీఏఎం)అని పిలుస్తారు.ఈ వ్యాధి నేగ్లేరియా ఫౌలెరి అనే అమీబా వల్ల వస్తుంది. ఈ అమీబా నీటి ద్వారా శరీరంలోకి చేరినప్పుడు, నాలుగు రోజుల్లోనే అది మానవ నాడీ వ్యవస్థపై అంటే మెదడుపై దాడి చేస్తుంది. 14 రోజుల వ్యవధిలో ఇది మెదడులో వాపుకు కారణమవుతుంది. ఫలితంగా బాధితుడు మరణిస్తాడు. ఈ ఏడాది కేరళలో ఈ వ్యాధి కారణంగా ఇప్పటి వరకూ ముగ్గురు మరణించారు. అయితే.దీనికి ముందు కూడా మన దేశంలోని వివిధ ఆసుపత్రులలో అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్ కేసులు నమోదయ్యాయి. కేంద్ర ప్రభుత్వ ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడీఎస్‌పీ) తెలిపిన వివరాల ప్రకారం ఈ వ్యాధి బారినపడి కేరళ, హర్యానా, చండీగఢ్‌లలో ఇప్పటివరకు 22 మంది మృతి చెందారు. వీటిలో ఆరు మరణాలు 2021 తర్వాత నమోదయ్యాయి. కేరళలో మొదటి కేసు 2016లో వెలుగులోకి వచ్చింది.

**అప్రమత్తమైన కేరళ ప్రభుత్వం**

అమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్ నివారణపై చర్చించేందుకు ముఖ్యమంత్రి పినరయి విజయన్ నేతృత్వంలో ప్రత్యేక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ ఎవరూ కూడా మురికి నీటి ప్రదేశాల్లో ఈతకు వెళ్లకుండా చూడాలని సీఎం అధికారులను ఆదేశించారు. స్విమ్మింగ్ పూల్స్‌లో క్లోరినేషన్ తప్పని సరి చేయాలని, చిన్నారులు ఈ వ్యాధి బారిన పడే అవకాశం ఎక్కువగా ఉన్నందున వారు నీటి వనరులలోకి ప్రవేశించినప్పుడు అదనపు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. స్విమ్మింగ్ చేసే సమయంలో నోస్ క్లిప్‌లను ఉపయోగించడం వల్ల ఈ ఇన్‌ఫెక్షన్‌ను నివారించవచ్చన్నారు. ప్రతి ఒక్కరూ నీటి వనరులను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఆరోగ్య మంత్రి వీణా జార్జ్, ముఖ్య కార్యదర్శి డాక్టర్ వేణు, ఆరోగ్య శాఖ అదనపు ముఖ్య కార్యదర్శి రాజన్ ఖోబ్రగాడే తదితరులు పాల్గొన్నారు.

# అమ్మకిచ్చిన మాట తప్పా.. అందుకే మంత్రిని కాలేకపోయా.. బొబ్బిలి ఎమ్మెల్యే ఆసక్తికర వ్యాఖ్యలు..

అమరావతి : ఆంధ్రప్రదేశ్ చరిత్రలో బొబ్బిలికి ఒక ప్రత్యేక స్థానం ఉంటుంది. బొబ్బిలి అనగానే నాడు వీరోచితంగా జరిగిన బొబ్బిలి యుద్ధం అందరి మదిలో మెదులుతుంది.1757లో విజయనగరం గజపతిరాజులకు, బొబ్బిలి రాజులకు మధ్య జరిగిన యుద్ధం.. వందల ఏళ్లు గడిచినా ఇప్పటికీ నాటి చారిత్రక ఆనవాళు దర్శనమిస్తుంటాయి. అయితే కాలక్రమంలో రాజుల రాజరికం కనుమరుగై ప్రజాస్వామ్యం అమలులోకి వచ్చింది. అయితే ప్రజాస్వామ్యంలో కూడా విజయనగరం గజపతిరాజులు, బొబ్బిలి రాజులు తమ ప్రాభల్యాన్ని చాటుకుంటున్నారు. ప్రస్తుతం బొబ్బిలి రాజుల వారసులే బొబ్బిలి ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. 2004 నుండి 2019 వరకు మూడుసార్లు బొబ్బిలి నుండి సుజయకృష్ణ రంగారావు ఎమ్మెల్యేగా ఉండగా, ప్రస్తుతం 2024లో సార్వత్రిక ఎన్నికల్లో సుజయ కృష్ణ రంగారావు సోదరుడు ఆర్ వి ఎస్ కె కె రంగారావు అలియాస్ బేబీనాయన ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈయన పార్టీలో అత్యంత క్రియాశీలంగా వ్యవహరించారు. బొబ్బిలితో పాటు పక్క నియోజకవర్గాల్లో సైతం వీరి ప్రాబల్యం ఉంటుంది. ప్రస్తుత ఎన్నికల్లో ఇటు బేబీ నాయన, అటు ఆయన సోదరుడు మాజీ మంత్రి సుజయ కృష్ణ రంగారావు పార్టీ గెలుపు కోసం చాలా కష్టపడ్డారు. ఈ నేపథ్యంలోనే క్యాబినెట్ లో తనకు మంత్రి పదవి దక్కుతుందని ఆశించారు. ఆయన అనుచరులు కూడా మంత్రి పదవి వస్తుందని ధీమాగా ఉన్నారు. కానీ ఆఖరి నిమిషంలో బేబీనాయనకు మంత్రి పదవి దక్కలేదు. అయినా పార్టీ నిర్ణయం మేరకు మౌనం వహించారు. తమ అభిమానులకు సైతం ఎక్కడా పార్టీ పై తప్పుగా మాట్లాడొద్దని సూచించారు.ఈ క్రమంలోనే స్థానిక ఎమ్మెల్యేగా బొబ్బిలి మండలం కోమటిపల్లి బిసి గురుకుల ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులకు పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో బేబీ నాయన పాల్గొన్నారు. అక్కడ విద్యార్థులకు మోటివేట్ చేసే విధానంలో భాగంగా తన మనసులోని భావోద్వేగాన్ని బయటపెట్టి అందరినీ ఆశ్చర్యపరిచారు. తాను బొబ్బిలి రాకముందు చెన్నైలో ఉండేవాడినని, తనకు రాజకీయాలపై ఉన్న ఆసక్తితో బొబ్బిలి



వెళ్తానని తన అమ్మతో చెప్పానని అన్నారు. అప్పుడు అమ్మ నువ్వు బొబ్బిలి వెళ్ళొద్దని, బొబ్బిలి వెళితే నీకు చదువుకోవడం కుదరదని, కాబట్టి బొబ్బిలికి పంపనని అమ్మ చాలా గట్టిగా చెప్పింది. అయితే తాను మాత్రం బొబ్బిలిలో బాగా చదువుకొని డిగ్రీ కూడా పూర్తిచేస్తానని అమ్మకి మాట ఇచ్చానని అన్నారు. అలా తాను అమ్మకి మాట ఇవ్వడంతో అమ్మ తనను బొబ్బిలికి పంపించారని తెలిపారు.అలా బొబ్బిలికి వచ్చిన తరువాత నేను చిన్న వయస్సులోనే రాజకీయాల్లో పడిపోయి అమ్మకి ఇచ్చిన మాట పక్కనపెట్టి డిగ్రీ కూడా పూర్తి చేయలేకపోయానని చెప్పారు. కొండపల్లి శ్రీనివాస్ విదేశాల్లో చదువుకున్నాడు.. కాబట్టి మంత్రి పదవి దక్కిందని, తాను కూడా అమ్మకి ఇచ్చిన మాట తప్పకుండా డిగ్రీ పూర్తి చేసి ఉంటే బాగుండేదని, ఇప్పుడు మంత్రిని అయ్యి ఉండేవాడినని తన మనసులోని ఆవేదనను విద్యార్థుల ఎదుట వ్యక్తపరిచారు.కావున మంచి మంచి అవకాశాలు రావాలంటే పిల్లలు బాగా చదువుకోవాలని.. అప్పుడే మంచి అవకాశాలు వస్తాయని తన జీవితాన్ని ఒక పాఠంగా విద్యార్థులకు తెలియజేశారు బేబీ నాయన. మంత్రి పదవి దక్కకపోవడం.. దీనిపై ఎలా స్పందిస్తారోనని పార్టీలో చర్చ జరుగుతున్న క్రమంలో బేబీనాయన తన మనసులోని మాటను బయటపెట్టడంతో.. అది విన్న కొందరు అభిమానులు భావోద్వేగానికి గురయ్యారు. ఇదే విషయ ఇప్పుడు బొబ్బిలి ప్రాంతంలో చర్చనీయాంశంగా మారింది.

# ఉత్సవంలా అంత్యక్రియలు



డొంకేశ్వర్(ఆర్మూర్): అమ్మలా అభిమానించే ఆలయ పురోహితురాలు పరమపదించడంతో ఆమెకు ఘనమైన వీడ్కోలు పలకాలని నిర్ణయించారు ఆ గ్రామస్తులు. అంత్యక్రియలను ఉత్సవంలా నిర్వహించారు.వివరాలిలా ఉన్నాయి. పురానికి హితము చేకూర్చేవారు పురోహితులు.. దీనికి అతికినట్లు సరిపోతారు నిజామాబాద్ జిల్లా డొంకేశ్వర్ మండలం నికాల్‌పూర్ గ్రామానికి చెందిన రుకుంబాయి(84). ఊళ్లోని ముత్యాలమ్మ ఆలయం వద్ద సుమారు యాభై ఏళ్లుగా పూజారిగా పనిచేస్తున్న ఆమె.. అందరి తలలో నాలుకలా మెదిలారు. దీంతో గ్రామంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా రుకుంబాయి వద్దకు వచ్చి చెప్పుకునేవారు. ఆమెతో చెప్పుకుని అమ్మవారికి మొక్కితే సమస్యలు తీరుతాయని విశ్వసించేవారు. చుట్టు పక్క ల గ్రామాల ప్రజలకు సైతం ఆమె అంటే అభిమానం.ఆమె వృద్ధాప్యంతోపాటు ఆరోగ్యం క్షీణించి శుక్రవారం మరణించారు. ఊరందరి అ భిమానాన్ని చూరగొన్న ఆమెకు ఘనమైన వీడ్కో లు పలకాలని గ్రామస్తులు నిర్ణయించుకు న్నారు. ట్రాక్టర్‌పై సింహాసనం ఏర్పాటు చేసి భౌతిక కా యాన్ని అందులో ఉంచారు. బోనాల పండుగను త లపించేలా అంతిమ యాత్ర నిర్వహించారు. అంత్యక్రియల్లో మహిళలూ పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# అదిరిపోయే ఆఫర్ లాంచ్ చేసిన పేటీఎం.. వినియోగదారులు క్యూ కట్టడం ఖాయం..

అమరావతి : ఇటీవల బీమా రంగంలో పలు కీలక మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ముఖ్యంగా హెల్త్ ఇన్సూరెన్స్ విషయంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగ సంస్థలు పోటీ పడుతున్నాయి.ఒకటికి మించి మరో సంస్థ ఆఫర్స్ మీద ఆఫర్స్ ఇస్తున్నాయి. ఇటీవలే ఓ ప్రముఖ హాస్పిటల్ చైన్ కూడా ఇదే తరహా సేవలు అందించేందుకు రంగంలోకి దిగింది. తాజాగా పేటీఎం కూడా కొత్త ప్లాన్‌తో ముందుకొచ్చింది.పేటీఎం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ తన వ్యాపార భాగస్వాముల కోసం 'పేటీఎం హెల్త్ సాథీ' పేరిట ప్రత్యేక ఆరోగ్య మరియు ఆదాయ రక్షణ ప్లాన్ ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది 'పేటీఎం ఫర్ బిజినెస్' యాప్‌లో అందుబాటులో ఉన్నట్లు తెలిపింది. సరసమైన ధరలో సమగ్ర ఆరోగ్య సంరక్షణ ప్రయోజనాలను తన వ్యాపార భాగస్వామ్య విస్తారమైన నెట్‌వర్క్‌కు అందించాలనే లక్ష్యంలో దీన్ని ప్రారంభించినట్లు వెల్లడించింది.పేటీఎం హెల్త్ సాథీలో భాగమయ్యేందుకు కేవలం 35 నెలవారీ సబ్‌స్క్రిప్షన్ చెల్లిస్తే సరిపోతుంది. తద్వారా సంస్థ భాగస్వామ్య నెట్‌వర్క్‌లో అపరిమిత డాక్టర్ టెలికన్సల్టేషన్ మరియు ఇన్-పర్సన్ డాక్టర్ విజిట్ లతో కూడిన కలిగి అనేక రకాల సేవలను పొందవచ్చు. ప్రమాదాలు




లేదా ప్రకృతి వైపరీత్యాల వల్ల వ్యాపారానికి అంతరాయాలు కలిగితే ఆదాయ రక్షణ కవరేజీని కూడా అందిస్తుంది.డాక్టర్ టెలికన్సల్టేషన్ సర్వీస్ ద్వారా ప్రముఖ ఫార్మసీలలో డిస్కౌంట్లు మరియు డయాగ్నస్టిక్ టెస్ట్‌లతో సహా అదనపు ప్రయోజనాలు లభిస్తాయి. క్లెయిమ్ ప్రక్రియ కూడా పూర్తిగా క్రమబద్ధీకరించబడి ఉందని పేటీఎం చెబుతోంది. యాప్‌లో కేవలం కొన్ని క్లిక్‌లతో ఈ వ్యవహారాన్ని పూర్తి చేయవచ్చని పేర్కొంది. దీని పైలట్ స్కీమ్ మేలో ప్రారంభం కాగా ఇప్పటికే 3 వేల మంది వ్యాపార భాగస్వాములు రిజిస్టర్ అయ్యారు. అదికాస్తా విజయం సాధించడంతో ఈ నెల ప్రారంభంలో ఇతర వ్యాపారుల ందరికీ ఈ ఫీచర్‌ను అందించేందుకు పేటీఎం రెడీ అవుతోంది.

రాయల్ జర్నలిజం
ద్విభాషా దినపత్రిక
ROYAL JOURNALISM

# 14 పుణ్యక్షేత్రాలను సందర్శించేలా ఏపీఎస్ఆర్టీసీ అదిరిపోయే టూర్ ప్యాకేజీ!

అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతం నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రాల సందర్శన నిమిత్తం ఏపీఎస్ఆర్టీసీ కొత్త బస్సు సర్వీసులను పరిచయం చేసింది. అనంతపురం జిల్లా హిందూపురం నుంచి ఈ సూపర్ లగ్జరీ బస్సు సర్వీసును ప్రవేశపెట్టింది. ఈ టూర్‌లో హిందూపురం నుంచి కాశీ, అయోధ్యతోపాటు మొత్తం 14 పుణ్యక్షేత్రాలను దర్శించే అవకాశం కల్పిస్తున్నారు. మొత్తం ఎనిమిది రోజులపాటు సాగే ఈ యాత్రకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులు వెల్లడించారు. మరి ఈ టూర్‌లో సందర్శించబోయే 14 పుణ్యక్షేత్రాలు ఏంటి? టికెట్ ధరెంత? రూట్ మ్యాప్ ఎలా ఉంటుంది? లాంటి విషయాలను తెలుసుకుందాం!ప్రముఖ పుణ్యక్షేత్రాల సందర్శన నిమిత్తం హిందూపురం నుంచి జూలై 12 శుక్రవారం సాయంత్రం 6 గంటలకు సూపర్ లగ్జరీ బస్సులు బయలుదేరనుంది. 14 పుణ్యక్షేత్రాలను చూపించే ఈ టూర్‌లో మొత్తం ఎనిమిది రోజుల పాటు యాత్ర సాగుతుంది. ఈ యాత్రకు మరో ప్రత్యేకత కూడా ఉంది. ఆధ్యాత్మిక కేంద్రాలతోపాటు ప్రముఖ పుణ్య నదులలో పుణ్య స్నానాలు చేసేందుకు అవకాశం కల్పిస్తారు. అంతేకాదు, ప్రఖ్యాత పర్యాటక ప్రదేశాలలోని ప్రకృతి అందాలను ఆస్వాదించాలనుకునేవారి కోరిక కూడా నెరవేరుతుంది. కొన్ని పర్యాటక కేంద్రాలను కూడా చూపిస్తారు.

**రూట్ మ్యాప్ ఇలా ఉంటుంది..**

ముందుగా హిందూపురంలో బస్సు బయలుదేరిన హైదరాబాద్‌లో ఆగుతుంది. అక్కడ శంషాబాద్‌లో చిన్న జీయర్ స్వామి నిర్మించిన రామానుజచార్యుల దేవాలయం సందర్శనతోపాటు యాదగిరి గుట్ట నరసింహస్వామిని దర్శించుకోవచ్చు. అక్కడి నుంచి నిజామాబాద్‌లోని బాసర సరస్వతీ దేవి ఆలయ సందర్శన ఉంటుంది. అక్కడ నుంచి ఉత్తరప్రదేశ్ అలహాబాద్‌లోని ప్రయాగ్ రాజ్‌గంగ, యమున, సరస్వతీ నదుల్లో పుణ్య స్నానాలు ఆచరిస్తారు. అక్కడ ప్రత్యేక పూజల తర్వాత అయోధ్యకు బయలుదేరుతారు. అయోధ్యలో శ్రీరామ దర్శనం, సీతాదేవి ఇల్లు, జనక మహారాజ్ కోట సందర్శన ఉంటుంది. తర్వాత కాశీ (వారణాసి) చేరుకుని కాశీ విశ్వేశ్వరుని, కాశీ విశాలాక్షి దర్శనంతోపాటు గంగానది పుణ్యతీర్థ స్నానం ఉంటుంది. అనంతరం భైరవ దర్శనం చేసుకోవచ్చు.

**విశాఖ అందాలను కూడా...**

వారణాసి నుంచి నేరుగా విశాఖపట్నం జర్నీ ఉంటుంది. అక్కడ ఆర్‌కే బీచ్, కైలాసగిరి చూసిన తర్వాత సింహాచలం నరసింహస్వామిని దర్శించుకుంటారు. ఆ తర్వాత అన్నవరంలోని సత్యనారాయణ స్వామి దర్శనం చేసుకుని బయటకు వస్తారు. అక్కడి నుంచి ద్వారక తిరుమలలో వెంకటేశ్వరస్వామి, అన్నమయ్య క్షేత్రం సందర్శన ఉంటుంది. ద్వారకాతిరుమల నుంచి విజయవాడ చేరుకుని కనకదుర్గమ్మ అమ్మవారి దర్శనం ఉంటుంది. అక్కడి నుంచి పక్కనే ఉన్న అమరావతిలోని అమరేశ్వరుని దర్శనం చేసుకుంటారు. కోటప్పకొండ అమరేశ్వరుని కూడా దర్శనం చేసుకుంటారు. అక్కడి నుంచి శ్రీశైలం మల్లన్నస్వామి భ్రమరాంబ అమ్మవారి దర్శనం చేసుకున్న తర్వాత యాగంటి వెళ్లి యాగంటి బసవన్న దర్శనంతో యాత్ర ముగుస్తుంది. అక్కడి నుంచి హిందూపురం చేరుకుంటారు. ఈ ప్యాకేజీలో ఒక్కొక్క టిక్కెట్టు రూ. 8,500గా ధర నిర్ణయించారు. యాత్రకు వెళ్లాలనుకునేవారు అధికారిక వెబ్‌సైట్ లేదా డిపో అధికారులను సంప్రదిస్తే సరిపోతుంది. మరెందుకు ఆలస్యం.. మీరూ కుటుంబసమేతంగా ఈ టూర్ ప్యాక్‌ను ఇప్పుడే బుక్ చేసుకోండి మరి!

# భారత సైన్యానికి 35 వేల ఏకే-203 రైఫిళ్లు.. వీటి ప్రత్యేకత ఏంటో తెలుసా?

అమరావతి : భారత్-రష్యా జాయింట్ వెంచర్ అయిన ఇండో-రష్యన్ రైఫిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఐఆర్ఆర్‌పీఎల్) 35 వేల ఏకే-203 కలాష్నికోవ్ అసాల్ట్ రైఫిళ్లను భారత సైన్యానికి అందజేసింది. మేక్ ఇన్ ఇండియా, ఆత్మనిర్భర భారత్ కింద తయారైన ఈ రైఫిల్స్ సైన్యాన్ని బలోపేతం చేస్తాయి. భారతదేశం సమీకరించిన కలాష్నికోవ్ ఏకే-203 అసాల్ట్ రైఫిల్స్‌ను ఉత్తరప్రదేశ్‌లోని అమేథీ జిల్లాలో ఏర్పాటు చేసిన ఫ్యాక్టరీలో తయారు చేశారు. భారత్-రష్యా మధ్య ఒప్పందం భారతదేశంలో ఏకే-203 రైఫిల్స్ ఉత్పత్తిని నిర్ధారించడమే కాకుండా విస్తృతమైన సాంకేతికత బదిలీని కలిగి ఉంటుంది. అమేథీలోని ఇండో-రష్యన్ రైఫిల్స్ ప్రైవేట్ లిమిటెడ్ 6 లక్షల 70 వేల రైఫిళ్లను తయారు చేసేందుకు ఆర్డర్ పొందింది. ఉత్తరప్రదేశ్‌లో అమేథీలోని కోర్వా ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలో ఉత్పత్తి సౌకర్యాలు పూర్తిగా అత్యాధునిక యంత్రాలు, సాంకేతికతతో ఉన్నాయి. ఇప్పుడు నాణ్యమైన అసాల్ట్ రైఫిల్స్ తయారీ శరవేగంగా జరుగుతోంది. ఈ సౌకర్యాల ఏర్పాటులో భారతీయ, రష్యా సంస్థల మధ్య సహకారం ముఖ్యమైనది. ఏకే-203 అసాల్ట్ రైఫిల్ ఏకే-200 సిరీస్ ఆధునిక వెర్షన్ అనే సంగతి తెలిసిందే. ఇందులో 7.62ఐ39 మిమీ క్యాట్రిడ్జ్‌లను ఉపయోగించారు. ఈ రైఫిల్ కలాష్నికోవ్ రైఫిల్స్ సాంప్రదాయ లక్షణాలను కలిగి ఉంది. దీని నిర్వహణ సులభం. ఈ రైఫిల్స్ అధిక నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా ఉంటాయి. వివిధ ఆపరేటింగ్ పరిస్థితుల్లో ఆశించిన విధంగా పని చేస్తాయి. ఇది భారత సైన్యానికి తగిన ఎంపికగా మారింది. ఏకే-203 రైఫిల్ ఏకే సిరీస్‌లో అత్యంత ప్రాణాంతకమైన,




ఆధునిక రైఫిల్. యుద్ధభూమిలో సైనికుడికి కావాల్సిన అన్ని ఫీచర్లు ఇందులో ఉన్నాయి. ఏకే-203 బరువు కేవలం 3.8 కిలోలు కాగా.. కేవలం 705 మిమీ పొడవు మాత్రమే. చిన్నగా, తేలికగా ఉండటం వల్ల ఎక్కువసేపు మోసుకెళ్లినా అలసట ఉండదు. ఏకే-203 రైఫిల్ 7.62ఐ39మిమీ బుల్లెట్లను కాలుస్తుంది. 800 మీటర్ల పరిధిని కలిగి ఉంటుంది. అంటే ఏకే-203 పరిధిలోకి వస్తే శత్రువులెవరైనా తప్పించుకోవడం కష్టమే. ఈ రైఫిల్ ఒక నిమిషంలో 700 బుల్లెట్లను కాల్చగలదు. ఏకే-203 రైఫిల్‌లో 30 రౌండ్ల బాక్స్ మ్యాగజైన్ ఉంది. ఇదొక్కటే కాదు, శత్రువును దూరం నుండి బైనాక్యులర్స్ ద్వారా చూసేందుకు కూడా ప్రత్యేకంగా రూపొందించారు. ఈ ప్రత్యేకత మరింత ప్రాణాంతకం చేస్తుంది. వాస్తవానికి, ఇతర అసాల్ట్ రైఫిల్స్‌లో నిర్దిష్ట రకమైన టెలిస్కోప్‌ను మాత్రమే అమర్చవచ్చు, అయితే ప్రపంచంలోని ఏ టెలిస్కోప్‌నైనా ఏకే-203లో అమర్చవచ్చు.

# తమిళనాడులో బీఎస్పీ చీఫ్ దారుణ హత్య



న్యూఢిల్లీ : తమిళనాడులో బీఎస్పీ అధ్యక్షుడుచీఫ్ కె. ఆర్మ్ స్ట్రాంగ్ దారుణ హత్యకు గురయ్యారు. నలభై ఏడేళ్లున్న ఆర్మ్ స్ట్రాంగ్ తమిళనాడు బీఎస్పీకి అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్నారు. చెన్నై పెరంబూరు ప్రాంతంలో నిన్న రాత్రి ఈ హత్య జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు ఒక్కసారిగా వచ్చి ఆర్మ్ స్ట్రాంగ్ పై కత్తులతో దాడికి దిగారు. ఆయన వెంట ఇద్దరిని కూడా గాయపర్చారు. అయితే అతనిని వెంటనే ఆసుపత్రికి తరలించినా ప్రయోజనం లేకపోయింది. అప్పటికే ఆర్మ్ స్ట్రాంగ్ మరణించినట్లు వైద్యులు తెలిపారు. ఫుడ్ డెలివరీ బాయ్స్ వేషంలో...ఫుడ్ డెలివరీ బాయ్స్ వేషంలో వచ్చి ఈ హత్యకు పాల్పడ్డారు. అయితే ఈ హత్య చేసిన వారిని గుర్తించినట్లు పోలీసులు తెలిపారు. ఇందులో పాల్గొన్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. అయితే హత్యకు గల కారణాలు మాత్రం ఇంకా తెలియరాలేదు. బీఎస్పీ చీఫ్ మాయావతి ఈ దారుణ హత్యను ఖండించారు. నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

# వరుసగా షాకిస్తున్న ఆర్బీఐ.. ఏకంగా 7 బ్యాంకుల లైసెన్స్ రద్దు..

న్యూఢిల్లీ :బ్యాంకులపై ఆర్బీఐ నిఘా ఎప్పుడూ ఉంటుంది. బ్యాంకుల తీరుని ప్రతిక్షణం గమనిస్తూనే ఉంటుంది. నిబంధనలను ఉల్లంఘిస్తూ ఖాతాదారులకు నష్టం కలిగేలా నిర్ణయాలు తీసుకునే బ్యాంకులపై ఆర్బీఐ కొరడా ఝుళిపిస్తుంటుంది. నిబంధనలను అతిక్రమిస్తే కొన్నిసార్లు భారీగా జరిమానా విధిస్తుంది. ఆ నిబంధనల ఉల్లంఘన మరీ ఎక్కువగా ఉంటే కనుక కొన్ని సందర్భాల్లో బ్యాంకుల లైసెన్స్ ని రద్దు చేస్తుంటుంది. ఇటీవల కాలంలో నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన పలు బ్యాంకుల లైసెన్స్ ని ఆర్బీఐ రద్దు చేసిన విషయం తెలిసిందే. తాజాగా మరో బ్యాంకుకి ఆర్బీఐ షాకిచ్చింది. బ్యాంకు లైసెన్స్ ని రద్దు చేస్తూ నిర్ణయం తీసుకుంది. గత నెలలో కూడా పలు బ్యాంకుల లైసెన్స్ ని రద్దు చేసింది. ఉత్తరప్రదేశ్ లోని వారణాసి కేంద్రంగా పని చేస్తున్న బనారస్ మర్చంటైల్ కోఆపరేటివ్ బ్యాంకు దివాళా తీసింది. ఈ క్రమంలో సదరు బ్యాంకు లైసెన్స్ ని రద్దు చేసింది ఆర్బీఐ. ఈ బ్యాంకుకి ఏ మార్గంలోనూ ఆదాయం వచ్చే పరిస్థితి లేకపోవడం, ఆర్థిక పరిస్థితి పూర్తిగా దెబ్బ తినడం వల్లే ఈ బ్యాంకు విషయంలో కఠినమైన నిర్ణయం తీసుకున్నామని ఆర్బీఐ వర్గాలు తెలిపాయి. జూలై 4 నుంచే బనారస్ మర్చంటైల్ కోఆపరేటివ్ బ్యాంక్ లైసెన్స్ రద్దు నిర్ణయం అమలులో ఉందని ఆర్బీఐ వర్గాలు వెల్లడించాయి. ఇక ఖాతాదారుల విషయానికొస్తే.. 99.98 శాతం మంది డిపాజిటర్లకు డిపాజిట్ చేసిన సొమ్మును వెనక్కి ఇవ్వనున్నారు. డిపాజిట్ ఇన్సూరెన్స్




క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ ద్వారా డిపాజిటర్ల డబ్బును పూర్తిగా ఇవ్వనున్నారు. ఈ డిపాజిట్ ఇన్సూరెన్స్ క్రెడిట్ గ్యారంటీ కార్పొరేషన్ ద్వారా ఒక్కో డిపాజిటర్ కి 5 లక్షల రూపాయల వరకూ ఇన్సూరెన్స్ కవరేజీ అనేది ఉంటుంది. ప్రకృతి వైపరీత్యాల వల్ల బ్యాంకులు నష్టపోవడం, బ్యాంకులు దివాళా తీయడం వంటి సందర్భాల్లో ఇన్సూరెన్స్ కవరేజీని అందిస్తారు. ఈ బ్యాంకే కాదు.. జూన్ నెలలో రెండు బ్యాంకుల లైసెన్స్ ని రద్దు చేసింది ఆర్బీఐ. యూపీలోని ఘాజీపూర్ కి చెందిన పూర్వాంచల్ కోఆపరేటివ్ బ్యాంక్, ముంబైకి చెందిన సిటీ కోఆపరేటివ్ బ్యాంకుల లైసెన్సులను రద్దు చేసింది. జనవరి 2024లో రాజస్థాన్ లోని సుమేర్పూర్ మర్చంటైల్ అర్బన్ కోఆపరేటివ్ బ్యాంక్ లిమిటెడ్,

# కిడ్నీ రాకెట్ కేసులో మరో ట్విస్ట్..!

విశాఖపట్నం: కిడ్నీ రాకెట్ కేసు కలకలం రేపుతోంది.. ఈ కేసులో దర్యాప్తును ముమ్మరం చేశారు విశాఖ పోలీసులు.. అయితే, కిడ్నీ కేసులో మరో ట్విస్ట్ వచ్చి చేరింది. తమ దగ్గర ఎటు వంటి చట్ట విరుద్ధ మైన ట్రాన్స్ ప్లాంటేషన్ సర్జరీలు జరగవని ప్రకటించింది హాస్పిటల్ కో-ఆర్డినేటర్ అనిల్ ను ఉద్యోగం నుంచి తొలగించి పోలీసులకు అప్పగించామని వెల్లడించారు. నెఫ్రాలజిస్ట్ ప్రస్తావన లేకుండా జాగ్రత్త పడింది హాస్పిటల్ లో కో ఆర్డినేటర్ అనిల్ తో పాటు డాక్టర్ పేరు ఉండగా.. బాధితుల నుంచి వ్యక్తిగత అకౌంట్ కు 10 లక్షల రూపాయలు డిపాజిట్ చేయించారు అనిల్.. ఇక, కిడ్నీ రాకెట్ లో అనిల్ దళారీగా మారినట్టు ఆధారాలు చూపుతున్నారు పోలీసులు.. గతంలో అనిల్ పనిచేసిన హాస్పిటళ్లలో జరిగిన కిడ్నీ ఆపరేషన్లపై కూడా అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. ఈ కేఉసులో వివిధ కోణాలలో దర్యాప్తు చేస్తోంది స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్ అయితే, కిడ్నీ రాకెట్ కేసులో క్వీన్స్ ఎన్ఆర్ఐ హాస్పిటల్ చుట్టూ ఉచ్చు బిగిస్తోంది.. ఘటనపై ప్రత్యేక బృందంతో దర్యాప్తు చేస్తున్న నేపథ్యంలో ఆసుపత్రి వర్గాల్లో గుబులు రేగుతోంది.. తెలివిగా కిడ్నీ రాకెట్ కేసులో తప్పించుకునేందుకు హాస్పిటల్ యాజమాన్యం ప్రయత్నం చేస్తోంది.. తమ దగ్గర ఎటువంటి చట్ట విరుద్ధమైన ట్రాన్స్ ప్లాంటేషన్ సర్జరీలు జరగవని ప్రకటించారు.. కో ఆర్డినేటర్




అనిల్ ను ఉద్యోగం నుంచి తొలగించి పోలీసులకు అప్పగించామని వెల్లడించారు.. కో-ఆర్డినేటర్ అనిల్ పై పూర్తి తప్పును తోసేసింది హాస్పిటల్ యాజమాన్యం%శొ% హాస్పిటల్ యాజమాన్యానికి తెలియకుండానే డబ్బులు వసూలు చేశాడా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.. కిడ్నీ రాకెట్ లో అనిల్ దళారీగా మారినట్టు ఆధారాలు చూపుతున్నారు. మొత్తంగా ఈ వ్యవహారం ఇప్పుడు కలకలం రేపుతోంది.

# సర్టిఫైడ్ కాపీలు ఎందుకివ్వలేదు?




అమరావతి : మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిపై ఎస్సీ, ఎస్టి కేసు నమోదు చేయాలని కోరుతూ సస్పెన్షన్‌లో ఉన్న జడ్జి ఎస్ రామకృష్ణ మూడేళ్ల క్రితం చేసిన ఫిర్యాదులో చిత్తూరులోని కోర్టు సర్టిఫైడ్ కాపీలు ఎందుకివ్వలేదని హైకోర్టు ప్రశ్నించింది. రెండు రోజుల్లోగా పిటిషనరు రామకృష్ణకు సర్టిఫైడ్ కాపీల ప్రతులను అందజేయాలని సంబంధిత కోర్టు న్యాయాధికారి (పిఒ)ను ఆదేశించింది. పిటిషనరు అధికారికంగా కోర్టు ఉత్తర్వుల ప్రతిని కోరితే ఇప్పటి వరకు ఎందుకు ఇవ్వలేదో వివరణ ఇవ్వాలని పిఒను చీఫ్ జస్టిస్ ధీరజ్ సింగ్ ఠాకూర్, జస్టిస్ ఎన్ జయసూర్యతో కూడిన ధర్మాసనం శుక్రవారం ఆదేశించింది. పెద్దిరెడ్డిపై ఎస్సి, ఎస్టి కేసు నమోదుకు ఉత్తర్వులివ్వాలంటూ ప్రస్తుతం సస్పెన్షన్‌లో ఉన్న రామకృష్ణ చిత్తూరులోని మొదటి అదనపు జిల్లా కోర్టు/ఎస్సి, ఎస్టి కేసుల విచారణ ప్రత్యేక కోర్టులో ఫిర్యాదు చేశారు. ఈ కేసులో ఆ కోర్టు జారీ చేసిన ఉత్తర్వుల సర్టిఫైడ్ కాపీని అందజేయాలని రామకృష్ణ దరఖాస్తు చేసుకున్నప్పటికీ ఇవ్వలేదంటూ హైకోర్టులో వ్యాజ్యాన్ని దాఖలు చేయడంతో పైవిధంగా ఉత్తర్వులు వెలువడ్డాయి. తదుపరి విచారణ ఈ నెల 19కి వాయిదా పడింది.

# నీట్ యూజీ పరీక్ష రద్దు, అక్రమాల విషయంలో సుప్రీంకోర్టు తీర్పుపై ఉత్కంఠ..

అమరావతి : నీట్ యూజీ పరీక్ష రద్దు, అక్రమాలపై సుప్రీంకోర్టులో సోమవారం విచారణ జరగనుంది. 26 పిటీషన్లను కలిపి సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్ర చూడ్, జస్టిస్ జెబి పార్దివాలా, జస్టిస్ మనోజ్ మిశ్రా ధర్మాసనం విచారణ చేయనుంది. నీట్ యూజీ పరీక్ష రద్దు చేయాలని, తిరిగి పరీక్ష నిర్వహించాలని విద్యార్థులు, కోచింగ్ సెంటర్ల నిర్వాహకులు సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. నీట్ రద్దును వ్యతిరేకిస్తూ సుప్రీంకోర్టులో కేంద్రం, నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ అఫిడవిట్ దాఖలు చేసింది. నీట్ యూజీ పరీక్ష రద్దు చేయడం వల్ల నిజాయితీ కలిగిన లక్షల మంది అభ్యర్థులు నష్టపోతారని సుప్రీంకోర్టుకు కేంద్రం, ఎన్టీయే తెలిపింది. నీట్ పరీక్ష నిర్వహణలో అక్రమాలు జరిగినట్లు ఆధారాలు లేనప్పుడు పరీక్ష రద్దు చేయడం హేతుబద్ధం కాదని కేంద్రం, ఎన్టీయే కోర్టుకు తెలిపింది. నీట్ పరీక్ష రద్దు నిజాయితీగా పరీక్ష రాసిన అభ్యర్థులకు నష్టం చేకూరుస్తుందని, నిజాయితీగా పరీక్ష రాసిన విద్యార్థుల ప్రయోజనాలను కాపాడటానికి కట్టుబడి ఉన్నట్లు కేంద్రం స్పష్టం చేసింది. అక్రమాలకు ఆధారాలు ఉన్న సందర్భంలో అభ్యర్థుల ఆందోళన పరిగణలోకి తీసుకోవాలికానీ.. ఊహాగానాల ఆధారంగా పరీక్ష రద్దు కోరుతూ దాఖలైన పిటిషన్లను కొట్టివేయాలని కేంద్రం సుప్రీంకోర్టును కోరింది. పరీక్షల మోసాలకు సంబంధించి సీబీఐ దర్యాప్తు జరుపుతుందని



సుప్రీంకోర్టుకు కేంద్రం తెలిపింది. నీట్ పరీక్ష నిర్వహణలో పారదర్శకతకు సంబంధించి చేపట్టాల్సిన చర్యల కోసం అత్యున్నత స్థాయి కమిటీ ఏర్పాటు చేసినట్లు సుప్రీంకోర్టు దృష్టికి కేంద్ర ప్రభుత్వం తీసుకెళ్లింది. నీట్ పరీక్ష పారదర్శకంగా నిర్వహించామని అక్రమాలు చోటు చేసుకున్నట్లు జరుగుతున్న ప్రచారం అవాస్తవమని సుప్రీంకోర్టుకు ఎన్టీఏ తెలిపింది. నీట్ పరీక్షలో అక్రమాలు, మోసం, పేపర్ లీకేజ్ ఆరోపణలు పాట్నా, గోధ్రా లోని కొన్ని పరీక్ష కేంద్రాల పరిధిలో మాత్రమే ఉందని, నీట్ పరీక్ష రద్దు చేస్తే అభ్యర్థుల భవితవ్యం, అవకాశాలపై ప్రతికూల ప్రభావం పడుతుందని సుప్రీంకోర్టుకు దృష్టికి ఎన్టీయే తీసుకెళ్లింది.

# గుంతకల్లు రైల్వే డీఆర్‌ఎం వినీత్ సింగ్ అరెస్ట్




అమరావతి : గుంతకల్లు రైల్వే డీఆర్‌ఎం వినీత్ సింగ్‌ను సీబీఐ అధికారులు అరెస్ట్ చేశారు. కడపలో రైల్వే బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పనుల కాంట్రాక్టు కోసం కొంతమంది ధర ఖాస్తులు చేసుకున్నారు. అయితే కాంట్రాక్టు ఇప్పించాలంటే డబ్బులు ఇవ్వాలని రైల్వే డీఆర్‌ఎం వినీత్‌సింగ్ డిమాండ్ చేశారు. అయితే ఆయనకు సహకరించిన మరో నలుగురుని సీబీఐ అరెస్ట్ చేసింది. నిందితుడు వినీత్‌తో పాటు మరో నలుగురికి అరెస్ట చేశారు. సికింద్రాబాద్ సీబీఐ కార్యాలయానికి తరలించారు. కాగా గురువారం గుంతకల్లు డివిజన్ కార్యాలయంలో సీబీఐ అధికారులు తనిఖీలు నిర్వహించారు. అకౌంట్స్ సెక్షన్‌లో అవినీతికి పాల్పడిన అధికారులను పక్కా ఆధారాలతో పట్టుకున్నారు. గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధి కడవ వద్ద బ్రిడ్జి నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఈ పనులకు ఆన్ లైన్ టెండర్లు జరిగాయి. ఈ మేరకు కడపకు చెందిన ఓ కాంట్రాక్టర్ ప్రైజ్డ్ బిడ్డర్ అయ్యారు. అయితే ఈ పనులకు అక్సెప్టెన్సీ లెటర్ జారీ చేయాలని, ఇందుకు డబ్బులు ఇవ్వాలని డివిజన్ మేనేజర్, ఆఫీస్ సూపరింటెండెంట్లతో పాటు ఇతర సిబ్బంది డిమాండ్ చేశారు. దీంతో సీబీఐ అధికారులను కాంట్రాక్టర్ ఆశ్రయించారు. ఈ ఫిర్యాదుతో రంగంలోకి దిగిన అధికారులు డీఆర్‌ఎం వినీత్‌సింగ్ తోపాటు మరో నలుగురిని అరెస్ట్ చేశారు.

# త్రిపురలో షాకింగ్ ఘటన.. ఏకంగా 828 విద్యార్థులకు హెచ్ఐవీ పాజిటివ్

న్యూఢిల్లీ : దేశంలో ఈశాన్య రాష్ట్రం అయిన త్రిపురలో షాకింగ్ ఘటన చోటుచేసుకుంది. మొత్తం 828 మంది స్టూడెంట్స్‌కు హెచ్ఐవీ పాజిటివ్ వచ్చినట్లు స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అధికారులు వెల్లడించారు. అందులో ఇప్పటికే 47 మంది మృతిచెందగా.. 572 మంది బతికే ఉన్నారని అధికారులు తెలిపారు. అయితే, పేరుపొందిన విద్యా సంస్థల్లో ఉన్నత విద్యను అభ్యసించేందుకు త్రిపుర నుంచి చాలా మంది స్టూడెంట్స్ ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారు. రాష్ట్ర వ్యాప్తంగా యువత డ్రగ్స్ బానిసలు అవుతుండటంతో ఇటీవలే స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ అధికారులు 220 పాఠశాలలు, 24 కాలేజీలు, యూనివర్సిటీల్లో




అధ్యయనం చేపట్టారు.

# BJP Slams Rahul Gandhi Over His Hathras Visit

New Delhi: The Bharatiya Janata Party (BJP) has launched a scathing attack on Leader of Opposition in Lok Sabha Rahul Gandhi on Friday over his recent visit to Hathras.Rahul Gandhi met with the family of the victims who died in a stampede at self-styled godman 'Bhole Baba''s satsang in Hathras.Calling it a politically-motivated move, BJP IT Department chief Amit Malviya questioned why Rahul Gandhi has not visited Tamil Nadu in the aftermath of the hooch tragedy. "More than 65 people died in Kallakurichi hooch tragedy in Tamilnadu. Let alone visiting the victims and their families, Third Time Fail Rahul Gandhi didn't even post to commiserate. But he is in Hathras.This kind of politically expedient tragedy tourism is the ugly face of Balak Buddhi," said Malviya in a post on X. 65 people were killed in Tamil Nadu's Kallakurichi af-



ter consuming spurious liquor. Chief Minister MK Stalin-led Tamil Nadu government has announced a compensation of Rs 10 lakh to all the victims of the Kallakurichi hooch tragedy. However, a plea has been filed in the Madras High Court to strike sown the order of Rs 10 lakh compensation to all the victims of the Kallakurichi hooch tragedy, arguing that the victims were no activists or freedom fighters who have laid down their lives for a noble cause.

**Rahul Meets Kins of Stampede Victims**

Congress leader Rahul Gandhi, on Friday, met the family members of those who lost their lives in the stampede in Uttar Pradesh's Hathras. He left from the national capital early morning by road for Hathras. He was accompanied by Uttar Pradesh Congress chief Ajay Rai, state Congress in-charge Avinash Pande, party spokesperson Supriya Shrinate and other party leaders. After meeting with the families, Rahul Gandhi demanded an immediate disbursal of the compensation amount. "It is a sad incident. Several people have died. I don't want to say this from a political prism but there have been deficiencies on the part of the administration and the important thing is that maximum compensation should be given as they are poor families. I request UP CM Yogi Adityanath to provide compensation open-heartedly. If there is a delay in the compensation, it will not benefit anyone," said Rahul Gandhi.After meeting Gandhi, one of the member of the grieving families said, "He told us that he would help us with the help of the party... He asked us how everything happened..."

**What Happened in Hathras**

A total of 121 people, mostly women, died in the stampede in Uttar Pradesh' Hathras on July 2. The stampede took place during a gathering of preacher 'Bhole Baba' also known as Narayana Sakar Hari. The Uttar Pradesh Police has filed an FIR under various sections of the Bharatiya Nyay Sanhita including 105, 110, 126 (2), 223 and 238. UP CM Yogi Adityanath visited the stampede site and ordered a judicial probe into the matter.

## Painful! Sunita Williams stuck in space with no "permanent fix" for Boeing Starliner



Today is July 5 and it is a month after the launch of the two astronauts, Sunita Williams and Butch Wilmore, on the Boeing Starliner. The crisis-hit Starliner has forced both astronauts to stay in space aboard the International Space Station for a period much longer than the planned 8 days.However, for Boeing there is no problem. In fact, Boeing is even objecting to phrases being used by media like Sunita Williams stuck in space. Now, a month has passed and there is absolutely no good news about NASA and Boeing having permanently fixed the many glitches that the spaecraft is suffering from. In this situation, Boeing has thought it fit to say that the media coverage over the issue has been "Pretty painful", folks at Gizmodo reported.

Sunita Williams stuck in space or not?

At the same time, Boeing is refusing to accept that there is anything really wrong with the spacecraft, and that the crew is not stuck or stranded. In fact, Boeing insists that they are quite safe on the ISS.While the astronauts may be safe on the ISS, the question is not about the safety of the space station, the question is about the crisis-hit Boeing Starliner, which has developed a huge number of problems, including helium leaks as well as thruster outages.That there is something very wrong with the spacecraft is also why NASA has postponed the return flight of the crew.The danger to Sunita Williams and Butch Wilmore stems from the fact that the thruster problem can become deadly if it occurs anytime during the return flight back home to Earth. These thrusters are required to keep the Boeing Starliner at a proper angle to make a safe re-entry into Earth's atmosphere.If the angle is wrong, due to failure of any thrusters, then the spacecraft can be lost forever. Notably, all 5 thrusters had suffered outages and now, 4 have been repaired, but one is unrepairable.Shockingly, Boeing has even said that while its teams understand Starliner's problems, but they "don't understand them enough to fix them permanently."

## 'Modi government could fall by August': Lalu Yadav's big claim

Former Bihar Chief Minister and RJD Chief Lalu Prasad Yadav claimed that the Narendra Modi government, which came to power last month, could fall by August.The BJP-led NDA alliance came to power after securing a majority in the recently concluded assembly polls. The BJP, which was hoping to securing over 300 seats, was restricted to 240 seats and had to rely on alliance partners to form a coalition government.Less than a month after the new government took oath, Lalu Yadav claimed that the Narendra Modi-led government at the Centre was "very weak"."I appeal to all party workers to be ready, as elections can happen anytime. Modi's government in Delhi is very weak, and it could fall by August," Lalu Yadav said.Lalu Yadav made the remarks while addressing party workers on the Rashtriya Janata Dal's foundation day on Friday.The RJD chief further expressed satisfaction with the party's performance in the general elections.Meanwhile, Lalu Yadav's son and RJD leader Tejashwi Yadav said that he would not shy away from taking touch calls if he is chosen to lead the party."We've conducted a review of



our performance in the Lok Sabha election. If I'm chosen to lead the party, it is my responsibility to lead it to victory. I will not shy away from changing MLA candidates," Tejashwi Yadav said.

## CM Stalin's First Reaction Post BSP Leader's Assassination

Chennai: Chief Minister of Tamil Nadu MK Stalin, on Saturday,ordered the police to investigate the 'shocking' murder of BSP state president K Armstrong expeditiously.'Stalin wrote on X, "Bahujan Samaj Party State President Armstrong's assassination is shocking and deeply saddening. The police arrested those involved in the murder overnight."He added, "I would like to convey my deepest condolences to all of Armstrong's party, family, relatives and friends who are bereaved and I have ordered the police officers to conduct the case expeditiously and bring the culprits to justice as per the law."As many as eight suspects have been held in connection with the murder of Armstrong, police said, but political leaders and supporters of the slain leader have questioned if they were the real culprits. Supporters of the slain leader claimed his killing was "planned" and demanded a CBI probe into the death of the 52-year-old former Chennai Corporation Councillor.The Bahujan Samaj Party leader was hacked to death by a six-member bike-borne gang near his house in Perambur here on Friday. Chief Minister MK Stalin on Saturday expressed shock over Armstrong's death and expressed his condolences and said the culprits were caught in an overnight operation.A post-mortem on Armstrong's body was conducted at a government hospital here on Satur-



day. Supporters of Armstrong staged a protest outside the hospital, demanding a CBI probe into the killing. A BSP functionary said it was a "planned murder" and claimed there was an "intelligence failure."Therefore, the central agency should probe the case. The continued protest by Armstrong's supporters outside the hospital, located opposite the Chennai Central railway station, affected traffic movement on the busy Poonamalle High Road. They were later removed from there by the police. Chief Minister Stalin said he was shocked and anguished over Armstrong's death.At least eight suspects have been secured in connection with the murder of the BSP state president and 10 teams have been formed to crack the case, Asra Garg, Additional Commissioner (North) told reporters. He added that there are some "two to three suspicious motives, " but the exact one would come to light only after interrogating the suspects. Meanwhile, Viduthalai Chiruthaigal Katchi (VCK) founder and Lok Sabha member Thol Thirumavalavan claimed those who are under police custody presently in connection with the case had "surrendered" before them and that they were not the real culprits.Praising Armstrong for his public work, he said the deceased leader was a "trusted" colleague of BSP supremo and former Uttar Pradesh Chief Minister Mayawati. "His body will be kept for public homage at a private school in Perambur," he told reporters after visiting the government hospital. Tamil Nadu Congress Committee president K Selvaperunthagai also said the "real culprits" behind the murder should be brought to book. Senior Congress leader Rahul Gandhi was trying to speak to the family of the victim, he added.AIADMK general secretary and Leader of the Opposition, Edappadi K Palaniswami, condoled Armstrong's death and also slammed the ruling DMK over law and order. In a post on 'X,' he expressed concern over the killing of a "national party's state chief" and alleged there was no fear of police, government and law that had emboldened individuals to resort to such crimes and slammed the chief minister.BJP state president K Annamalai said violence and brutality had become normal in the three years of DMK rule and said the CM should ponder over if he has the moral right to continue in the post, vis-a-vis the law and order situation.

# NEET UG 2024 counselling postponed until further notice

The counselling for NEET UG 2024 has been postponed until further notice. The NEET UG all-India quota (AIQ) seat counselling, originally set to commence on July 6, has been delayed.This decision follows the Supreme Court's refusal to postpone the NEET UG counselling that was supposed to start on the same day.The Supreme Court, headed by CJI DY Chandrachud along with Justices JB Pardiwala and Manoj Misra, is scheduled to address several NEET UG 2024 petitions on July 8.These petitions involve allegations of a paper leak, requests for the cancellation of the entire exam with a demand for its reconduction, calls for an inquiry into the National Testing Agency's (NTA) operations, among other concerns.The NEET UG counselling process, encompassing various rounds such as stray vacancy rounds and mop-up rounds, was supposed to start off for students who successfully passed the medical entrance test. As part of the procedure, eligible candidates are required to register and make the necessary fee payments for their NEET UG counselling. Additionally, they must submit their choices, lock them in, upload essential documents, and physically report to the designated institute.Notably, NEET UG counselling within the 15 per cent All India Quota (AIQ) encompasses seats across government colleges, central and deemed universities, as well as positions reserved for beneficiaries of the Insured Persons (IP) quota in Employees' State Insurance Corporation (ESIC) medical colleges. Also included are seats at the Armed Forces Medical College (AFMC) in Pune.Moreover, the National Testing Agency recently announced the results of a retest conducted for 813 out of 1563 candidates on June 23. In the updated results, the top scorer count decreased from 67 to 61. This reduction occurred as six candidates, who originally received a perfect score of 720/720 due to grace marks awarded for time lost during the exam, did not achieve a flawless score in the retest. Nevertheless, these individuals maintained high scores exceeding 680.

## Will Budget 2024 expand women's livelihood programs?




In anticipation of Budget 2024, experts foresee Lakhpati Didi 2.0 as a potential game-changer for rural women's economic empowerment. The revised approach aims beyond income targets, focusing on sustainable business models, skill development, and market linkages.Finance Minister Nirmala Sitharaman unveiled the'Lakhpati Didi' schemeduring the Interim Budget 2024. The scheme aims to empower three crore women, an increase from the previous target of two crore. Highlighting the impact of self-help groups (SHGs), which include 83 lakh members and nine crore women, the Minister emphasized their role in transforming rural socio-economic dynamics through empowerment and self-reliance.Anticipation is mounting for Lakhpati Didi version 2.0 inBudget 2024, with expectations centred on transformative impacts beyond income generation. Ridhima Kansal, director of Rosemoore, highlighted potential expansions focusing on sustainable skill development and enhanced market linkages. She suggested increased allocations for digital literacy programs to empower rural women to capture e-commerce opportunities. She envisioned improved access to credit and microfinance, integrating the scheme with initiatives like the National Rural Livelihood Mission for comprehensive economic participation.Mamta Shekhawat, founder of Gradding.com, emphasized that the revised approach could significantly elevate women's livelihood programs by fostering women-led cooperatives, enhancing market influence, and providing social security benefits for long-term financial stability. Nidhi Aggarwal, Founder of SpaceMantra, expressed optimism that Lakhpati Didis 2.0 could catalyze gender-inclusive economic policies on a global scale.Pooja Choudhary, Founder of Lavanya The Label, envisioned 'Destination Lakhpati Didi' in Budget 2024 as a catalyst for rural women's financial inclusion and as a global role model for gender-inclusive economic development programs.With the formation of the new BJP-led NDA government, Finance Minister Nirmala Sitharamanis set to present her seventh consecutive Union Budget later this month, making her the first finance minister to do so. Media reports suggest the Budget may be presented on July 24 at 11 a.m., although this timing has not been confirmed. Independent verification by Mint was not available at the time of reporting.Disclaimer: The views and recommendations made above are those of individual analysts, and not of Mint. We advise investors to check with certified experts before making any investment decisions.

## Captain Anshuman Singh's widow Smriti Singh receives Kirti Chakra

President Droupadi Murmu on Friday conferred Kirti Chakra (posthumously) upon Captain Anshuman Singh for his courageous actions that saved the life of a fellow Army personnel during a fire incident.Captain Anshuman Singh, a doctor with the Army Medical Corps, 26th Battalion, the Punjab Regiment, was awarded for exhibiting "exceptional bravery and resolve to rescue many people in a major fire incident".Kirti Chakra is India's second-highest peacetime gallantry award.The Rashtrapati Bhavan later also shared pictures from the ceremony on its official X handle."President Droupadi Murmu conferred Kirti Chakra upon Captain Anshuman Singh, The Army Medical Corps, 26th Battalion The Punjab Regiment, posthumously. Disregarding his own safety, he exhibited exceptional bravery and resolve to rescue many people in a major fire incident," it said.President Murmu conferred 10 Kirti Chakras, including seven posthumously, to personnel of the Army and paramilitary forces for displaying indomitable courage and extraordinary valour in the line of duty.President Murmu, who is the Supreme Commander of the armed forces, also presented 26 Shaurya Chakras, including seven posthumously, to the personnel of the armed forces, Central Armed Police Forces and state/Union Territory police during a defence investiture ceremony held at the Rashtrapati Bhavan, the defence ministry said in a statement.The Shaurya Chakra is India's third-highest peacetime gallantry award after the Ashok Chakra and Kirti Chakra.Several Army veteran shared a video from the award ceremony that showed Captain Anshuman Singh's young widow collecting the gallantry award from President Droupadi Murmu.Sharing the video and some images, Col Amit Kumar (retired) wrote, "Captain Anshuman Singh, a doctor with the Army Medical Corps, 26TH Battalion Punjab Regiment, was awarded for exhibiting 'exceptional bravery and resolve to rescue many people in a major fire incident'. What a Soldier expect from the Nation and what is our duty towards his family? Irrespective of rank and service.. Either When he is alive or he has laid down his life.. After Nation there is a responsibility of his family. Whether Death benefits will fulfill his absence? See the two important ladies.. The mother and wife.. There are many in families! It pains me and them when people speaks about the terms and conditions ...How many die for the Nation?rigadier Hardeep Singh Sohi,Shaurya Chakra (R) @Hardisohi · 13h Thank you for your service to the Nation, Captain Anshuman Singh,#KirtiChakra. The Nation Will Always Remain Indebted to You for Your Sacrifice. Jai Hind Brigadier Hardeep Singh Sohi (retired), a Shaurya Chakra awardee, wrote, "Thank you for your service to the Nation, Captain Anshuman Singh,#KirtiChakra. The Nation Will Always Remain Indebted to You for Your Sacrifice. Jai Hind."Wing Commander Aman Choudhary (retired) said, "Captain Anshuman Singh Army Medical Corps. From: Uttar Pradesh. Conferred Kirti Chakra (Posthumously) By the Hon'able President of India! He made supreme sacrifice last year at Siachen Glacier! Salute."The gallantry awards were given for displaying conspicuous gallantry, indomitable courage and extreme



devotion to duty, the defence ministry said."Attended the Defence Investiture Ceremony-2024 (Phase-1) at Rashtrapati Bhavan, where Rashtrapati Ji presented the Gallantry Awards. Our nation is proud of the valour and dedication of our brave soldiers. They exemplify the highest ideals of service and sacrifice. Their courage will always inspire our people," Prime Minister Narendra Modi posted on X and also shared photos.

### What happened to Captain Anshuman Singh?

In July 2023, a short circuit sparked a fire in an Indian Army ammunition dump at Siachen around 3am. Captain Anushman Singh bravely rescued individuals trapped inside a fibre-glass hut near the dump as it ignited. He also endeavored to retrieve essential medicines from a nearby medical investigation shelter threatened by the fire. Tragically, he sustained severe burns in the process and passed away shortly afterward.Captain Anushman Singh had married earlier in February after graduating from Armed Forces Medical College, Pune. His assignment at Siachen, part of Operation Meghdoot, marked his first posting.

## BMC Workers Surprised By Unusual Items Found In Marine Drive Garbage Clean-Up

The Rohit Sharma-led Team India landed at Delhi Indira Gandhi International Airport on Thursday morning after being stranded for days in Barbados due to a hurricane Beryl-induced delay.In the T20 World Cup final, India defeated first-time finalist South Africa by seven runs in a thrilling match in Barbados last week.Upon landing in the capital on Thursday morning, the Men in Blue assembled at a hotel before heading to a breakfast meeting with Prime Minister Narendra Modi. After meeting with PM Modi, the team departed for Mumbai from New Delhi.In Mumbai, over three lakh cricket fans gathered at Marine Drive and Wankhede Stadium late Thursday night to celebrate the victory of Team India. As the celebrations wound down, the task of restoring the area to its original condition fell upon the Brihanmumbai Municipal Corporation (BMC).According to a report shared by the Hindustan Times, BMC



workers and volunteers commenced the clean-up operation at 11:30 PM on Thursday, continuing through the night until 8 am on Friday. Their efforts filled two large dumpers and five small jeeps with a significant amount of trash.Civic officials reported that out of the 8,000 to 9,000 kgs of garbage collected, 3,000 kgs comprised shoes and slippers. The remaining trash included plastic bottles, umbrellas, posters, banners, and food wrappers. The clean-up operation was led by Assistant Commissioner Jaideep More and involved 100 workers from the solid waste management department. They were supported by volunteers from local NGOs such as Ramay Mahila Sangh, Paras Mani Mahila Sevak Sangh, Aadhar Pratishthan, Nirankari Seva Sangh, and Om Shiva Shakti Mandal.Despite being on the ground by 11 PM, rain, a slow-moving crowd, and traffic delays prevented the workers from beginning their clean-up efforts immediately. "Although we expected this quantum of litter, we were surprised by the shoes and slippers. We had not seen anything like this before," remarked a supervisor. But they will be recycled. The actual clean-up work began at 3 AM and was completed by 8 AM.Morning walkers were delighted to find Marine Drive and the surrounding areas restored to their original condition, thanks to the dedicated efforts of the BMC workers and volunteers.

రాయల్ సినిమా




రాయల్ స్పోర్ట్స్

# చిన్న బ్రేక్ మాత్రమే: విశ్వక్ సేన్


టాలీవుడ్ యంగ్ హీరో, మాస్ కా దాస్ విశ్వక్ సేన్.. వరుస సినిమాలతో బిజీగా గడుపుతున్న విషయం తెలిసిందే. నాన్ స్టాప్ గా షూటింగ్స్ లో పాల్గొంటున్నారు. 2024లో ఇప్పటికే రెండు చిత్రాలతో అలరించారు. గామిలో అఘోర శంకర్ గా కనిపించి విమర్శకుల ప్రశంసలు కూడా అందుకున్నారు. గ్యాంగ్స్ ఆఫ్ గోదావరి మూవీలో లంకల రత్నగా సందడి చేశారు. తన ట్యాగ్ కు తగ్గట్లు కనిపించి ఆకట్టుకున్నారు.ఇటీవల ఆయన మరో మూవీ లైలా స్టార్ట్ అయిన సంగతి తెలిసిందే. కొద్ది రోజుల క్రితమే షూటింగ్ ప్రారంభం అవ్వగా.. మేకర్స్ స్పెషల్ అప్డేట్ ఇచ్చారు. మూవీ నుంచి విశ్వక్ సేన్ ఫస్ట్ లుక్ ను రిలీజ్ చేశారు. కెరీర్ లో తొలిసారి లేడీ గెటప్ లో కనిపించనున్నారు విశ్వక్ సేన్. మెకానిక్ రాకీ మూవీ నుంచి కూడా త్వరలోనే అప్డేట్ రానుంది. ప్రస్తుతం ఆయన చిత్రాలన్నీ సెట్స్ పై ఉన్నాయి.ఇదంతా పక్కన పెడితే.. కొద్ది రోజుల క్రితం ఇన్ స్టాగ్రామ్ స్టోరీలో సోషల్ మీడియాకు దూరమవుతున్నానని పోస్ట్ పెట్టారు. ఆ తర్వాత నుంచి అసలు విశ్వక్ ఇన్ స్టాగ్రామ్ అకౌంట్ కూడా కనపడట్లేదు. ట్విట్టర్ లో మాత్రం ఆయన అకౌంట్ ఉంది. ఇప్పుడు ఈ విషయంపై ట్విట్టర్ లో స్పందించారు విశ్వక్. "అందరికీ హాయ్.. ఇన్ స్టాగ్రామ్ కు చిన్న బ్రేక్ మాత్రమే. దాని కోసం మీరు ఎవరూ చింతించాల్సిన పనిలేదు. నా టీమ్ ఎక్కువగా ట్విట్టర్ ను వాడుతోంది. అందుకే నా ఇన్ స్టా డీయాక్టివేషన్ గురించి ఒత్తిడికి గురికావద్దు" అని తెలిపారు."కొద్ది రోజులుగా నా సోషల్ మీడియా అకౌంట్స్ డీయాక్టివేషన్ కోసం చాలా మంది మెసేజెస్ పెడుతున్నారు. అంతా బాగానే ఉందా అని అడుగుతున్నారు. ఇది చాలా ఫన్నీగా ఉంది. సోషల్ మీడియా అకౌంట్స్ పర్సనల్ లైఫ్ ను నిర్వచించలేవు. ఎవరైనా కూడా సోషల్ మీడియాను కొంత వరకు మాత్రమే సీరియస్ గా తీసుకోవాలని కోరుతున్నా" అని పోస్ట్ పెట్టారు విశ్వక్ సేన్.ప్రస్తుతం ఆయన పోస్ట్ నెట్టింట ఫుల్ వైరల్ అవుతోంది. విశ్వక్ సేన్ నిర్ణయంపై ఫ్యాన్స్, నెటిజన్లు రకరకాలుగా స్పందిస్తున్నారు. అస్సలు ఏం జరిగిందని అంటున్నారు.

# రూ.300 కోట్లతో రిస్క్ వద్దనుకున్నారా..!




తమిళ స్టార్ హీరో సూర్య త్వరలో కంగువా సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నాడు. ఇప్పటికే విడుదల అవ్వాల్సిన కంగువ సినిమా పలు కారణాల వల్ల వాయిదా పడుతూ వస్తుంది. కంగువాతో సంబంధం లేకుండా ఆకాశమే నీ హద్దురా సినిమా దర్శకురాలు సుధ కొంగర దర్శకత్వంలో సూర్య ఒక సినిమాకు ఓకే చెప్పాడు.సూర్య, సుధ కొంగర కాంబో కి మంచి క్రేజ్ ఉంది, వీరిద్దరు కలిసి సినిమా చేస్తే ఖచ్చితంగా మరో జాతీయ అవార్డు రావడం ఖాయం అంటూ నెటిజన్స్ తో పాటు మీడియా సర్కిల్స్ లో కూడా ప్రచారం జరిగింది. సినిమా ప్రకటన వచ్చి నెలలు గడుస్తున్నా కూడా ఇప్పటి వరకు కెమెరా స్విచ్ ఆన్ చేయక పోవడంతో అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.ఆ అనుమానాలకు బలం చేకూర్చే విధంగా ఇటీవల దర్శకురాలు సుధ కొంగర ఒక చిట్ చాట్ లో సూర్య తో సినిమా విషయమై ప్రస్తుతానికి ఏం చెప్పలేక పోతున్నాను అన్నట్టుగా వ్యాఖ్యలు చేసింది. సుధ కొంగర సినిమా కి డేట్లు ఇవ్వకుండా కొత్త సినిమాను సూర్య ప్రారంభించడం కూడా చర్చనీయాంశం అయ్యింది.ఇంతకు సూర్య తో సుధ కొంగర చేయాల్సిన సినిమా కు ఏం అయ్యిందనే ప్రశ్నలకు తమిళ ఇండస్ట్రీ వర్గాల నుంచి అందుతున్న సమాధానం ప్రకారం... 1965 లో జరిగిన హిందీ భాష వ్యతిరేక ఉద్యమం ఆధారంగా ఈ సినిమాను రూపొందించాలి అనుకున్నారు. అయితే ప్రస్తుతం ఉన్న కేంద్ర ప్రభుత్వం వల్ల సినిమా విడుదల సమయంలో సమస్యలు వచ్చే అవకాశాలు ఉన్నాయి అనే అభిప్రాయాలు వ్యక్తం అయ్యాయట.రూ.300 కోట్ల బడ్జెట్ తో తీయాలి అనుకున్న ఈ సినిమా విడుదల సమయంలో ఇబ్బందులు ఎదుర్కొంటే చాలా పెద్ద రిస్క్ అవుతుంది. అందుకే నిర్మాత మరియు హీరో కూడా ఈ ప్రాజెక్ట్ విషయమై ఆలోచనల్లో పడ్డారు అనేది టాక్. అంత బడ్జెట్ పెట్టి రిస్క్ తీసుకోవాలని ఎవరు అనుకుంటారు అన్నట్లుగా కొందరు తమిళ ఇండస్ట్రీ వర్గాల వారు కామెంట్స్ చేస్తున్నారు. రాబోయే కాలంలో కూడా వీరి కాంబో మూవీ ఉండక పోవచ్చు అనేది తమిళ మీడియా వర్గాల్లో జరుగుతున్న ప్రచారం.

# పూరి కూడా చెక్కడం మొదలు పెట్టాడా?




డ్యాషింగ్ డైరెక్టర్ పూరి జగన్నాథ్ సినిమా అంటే రెండు నెలల్లో షూటింగ్ పూర్తవుతుంది. అటుపై మరో నాలుగు నెలలు మిగతా పనుల కోసం సమయం తీసుకుంటారు. మొత్తంగా ఆరు నెలల్లో అన్ని పనులు చుట్టేసి రిలీజ్ చేయడం అన్నది పూరి స్టైల్. అదంతా ఈజీ కాదు. పూరి వర్కాహాలిక్. వేగంగా రాయడం..తీయడంపై అతనో ఎక్స్ పర్ట్. సీరియల్స్ కి పనిచేసిన అనుభవం కూడా ఉండటంతో? పనితనంలో వేగం పెరిగిందని అంటాడు పూరి.అతని పనితనాన్ని మెచ్చి దర్శక దిగ్గజం రాజమౌళి సైతం పూరి వద్ద అసిస్టెంట్ గా పనిచేస్తాను? అన్నా రంటే పూరి గొప్పతనం గురించి చెప్పాల్సిన పనిలేదు. తొలి సినిమా నుంచి మొన్నటి ఇస్మార్ట్ శంకర్ వరకూ పూరి ఇదే శైలిలో పనిచేసుకుంటూ వచ్చారు. అయితే వైఫల్యాలు పూరిని పూర్తిగా మార్చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆయన రామ్ తో డబుల్ ఇస్మార్ట్ తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా సెట్స్ కి వెళ్లి చాలా కాలమవుతోంది.కానీ ఇంతవరకూ షూటింగ్ పూర్తి కాలేదు. తాజాగా షూటింగ్ పూర్తయిందంటూ ఓ అప్ డేట్ వచ్చింది. దీంతో ఈ సినిమాని పూరి ఎంతగా చెక్కుతెన్నాడో? అద్దం పడుతుంది. ఇంత సమయం ఏ సినిమాకి తీసుకోలేదు. తొలిసారి ఎక్కువ టైమ్ తీసుకుని చేసిన సినిమా ఏది? అంటే అది ఇదేనని చెప్పాలి. వైఫల్యాల నేపథ్యంలో పూరి సతీమణి కూడా నెమ్మదిగా తీయమని సలహా ఇచ్చారు.ఈ విషయంలో పూరి ఆమె సలహాని కూడా పాటిస్తూ ముందుకెళ్తున్నారు. పూరికి ఈ సక్సస్ చాలా కీలకం. గత సినిమా లైగర్ ఎలాంటి అనుభవాన్ని అందించిందో తెలిసిందే. సినిమా ఫ్లాప్ అవ్వడంతో పంపిణీ దారులతో పెద్ద యుద్ధమే చేయాల్సి వచ్చింది. ఆ విమర్శలన్నింటికీ డబుల్ ఇస్మార్ట్ తో ఫుల్ స్టాప్ పెట్టాల్సి ఉంది. అందుకే పూరి కంగారు పడకుండా నెమ్మదిగా ఈ సినిమా చేస్తున్నారు.

# రాజమౌళి.. కాస్త ఫ్యాన్స్ మాట వింటారా?



టాలీవుడ్ లో కొన్ని కాంబోల్లో సినిమాలు రావాలని ఫ్యాన్స్ ఎప్పుడూ కోరుకుంటారు. అలాంటి కాంబోలు చాలానే ఉన్నాయి. వాటిలో ఒకటైన సూపర్ స్టార్ మహేష్ బాబు, దర్శకధీరుడు రాజమౌళి కాంబినేషన్ లో సినిమా తెరకెక్కబోతున్న విషయం తెలిసిందే. వీళ్లిద్దరి కలయికలో మూవీ కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు అంతా. భారీ బడ్జెట్ తో కేఎల్ నారాయణ నిర్మిస్తున్న ఈ మూవీ ప్రీ ప్రొడక్షన్ పనులు ప్రస్తుతం శరవేగంగా జరుగుతున్నాయి.అయితే SSMB 29పై ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. అందుకు తగ్గట్లే మేకర్స్ కూడా స్టోరీ రెడీ చేశారని తెలుస్తోంది. రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్.. చాలా రోజులపాటు మూవీ స్టోరీ కోసం వర్క్ చేసినట్లు తెలిపారు. కథకు సంబంధించి చిన్న చిన్న హింట్స్ ఇచ్చారు. రీసెంట్ గా డైలాగ్ స్క్రిప్ట్ ను కూడా పూర్తి చేశారని సమాచారం. ఈ సినిమా కోసం మహేష్ బాబు.. కంప్లీట్ మేకోవర్ అవుతున్నారు.ఇప్పటికే లాంగ్ హెయిర్, గెడ్డంతో మహేష్ బాబు కనపడుతున్న పిక్స్, వీడియోస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. సినిమాలో మహేష్ ఇప్పటి వరకు ఎవరూ చూడని లుక్ లో కనిపిస్తారని తెలుస్తోంది. అయితే %యూవీదీ% 29 అఫిషియల్ అనౌన్స్మెంట్ ఇంకా రాలేదు. దీంతో మహేష్ బాబు బర్త్ డే (ఆగస్టు 9) దగ్గర పడుతున్న వేళ... ఆయన అభిమానులు సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున పోస్టులు పెడుతున్నారు.మూవీకి సంబంధించి అధికారిక ప్రకటన ఇచ్చి.. కీలక అప్డేట్ ఇవ్వాలని మేకర్స్ ను కోరుతున్నారు. మెయిన్ కాస్టింగ్ అండ్ టెక్నీషియన్స్ వివరాలను అనౌన్స్ చేయాలని రిక్వెస్ట్ చేస్తున్నారు. ఆరోజే రిలీజ్ డేట్ అనౌన్స్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు. షూటింగ్ కూడా స్టార్ట్ చేయాలని అంటున్నారు. ఇదే సరైన సమయమని చెబుతున్నారు. ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఆ పోస్టులే కనిపిస్తున్నాయి.హాలీవుడ్ రేంజ్ లో అత్యధిక బడ్జెట్ తో నారాయణ ఈ చిత్రాన్ని రూపొందించనున్నారని తెలుస్తోంది. ఆస్కార్ అవార్డ్ విన్నింగ్ మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి సంగీతం అందిస్తున్నారు. విలన్ రోల్ లో పృథ్వీరాజ్ సుకుమారన్ నటిస్తారని వార్తలు వచ్చినా.. ఇప్పుడు కోలీవుడ్ స్టార్ చియాన్ విక్రమ్ యాక్ట్ చేస్తారని సమాచారం. మరి మహేష్, జక్కన్న తమ సినిమాకు సంబంధించి ఎలాంటి నిర్ణయం తీసుకున్నారో, ఎప్పుడు షూటింగ్ స్టార్ట్ చేస్తారో చూడాలి.

# గ్లామరస్ భాగ్యశ్రీ .. తర్వాత ఏం చేస్తుందో?



భాగ్యశ్రీ భోర్సే.. ప్రస్తుతం టాలీవుడ్ క్రేజీ హీరోయిన్ గా మారిపోయింది ఈ మరాఠీ బ్యూటీ. మాస్ మహారాజా రవితేజ మిస్టర్ బచ్చన్ మూవీతో తెలుగు సినీ ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వనుంది అమ్మడు. మోడల్ గా మంచి గుర్తింపు తెచ్చుకున్న బ్యూటీ.. బాలీవుడ్ లోకి ఇప్పటికే యారియాన్ 2 సినిమాతో అడుగుపెట్టింది. అయితే తెలుగులో ఆమె నటించిన ఒక్క మూవీ కూడా రిలీజ్ కాకుండానే ఇక్కడ వరుస ఆఫర్లు దక్కించుకుంటున్నట్లు తెలుస్తోంది.మిస్టర్ బచ్చన్ పూజ కార్యక్రమాలకు సంబంధించిన పిక్స్ బయటకు రాగానే.. కుర్రాళ్ల క్రష్ లిస్ట్ లోకి చేరిపోయింది అమ్మడు. అయితే మిస్టర్ బచ్చన్ మూవీలో నటిస్తుండగానే.. విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరి ప్రాజెక్ట్ కు హీరోయిన్ గా భాగ్యశ్రీ సెలెక్ట్ అయినట్లు తెలుస్తోంది. శ్రీలీల తప్పుకోవడం వల్ల ఆమెను మేకర్స్ సెలెక్ట్ చేసుకున్నారని సమాచారం. నేచురల్ స్టార్ నానితో పాటు మాలీవుడ్ హీరో దుల్కర్ సల్మాన్ చిత్రాల్లో అవకాశాలు అందుకున్నట్లు టాక్.అయితే ఇప్పుడు టాలీవుడ్ లో టాక్ ఆఫ్ ది టౌన్ గా మారింది మిస్ ఇండియా దివా భాగ్యశ్రీ భోర్సే. ఎక్కడ చూసినా ఆమె కోసమే మాట్లాడుకుంటున్నారు. అందుకు కారణం ఆమె లుక్సే. మిస్టర్ బచ్చన్ మూవీ నుంచి రీసెంట్ గా 30 సెకండ్స్ మ్యూజిక్ ప్రోమో వచ్చిన విషయం తెలిసిందే. మంచి రెస్పాన్స్ దక్కించుకుని ఫుల్ వ్యూస్ తో దూసుకుపోతున్న ప్రోమోలో భాగ్యశ్రీ గ్లామరస్ లుక్స్ కు అంతా ఫిదా అయిపోయారు. ఆమె అందం, అభినయానికి ఫ్లాట్ అయ్యారు.దీంతో టాలీవుడ్ కు అదిరిపోయే బ్యూటీ పరిచయం అవుతుందని సినీ ప్రియులు కామెంట్స్ పెడుతున్నారు. సిల్వర్ స్క్రీన్ ను షేక్ చేసేందుకు సిద్ధంగా ఉందని చెబుతున్నారు. ఫ్యూచర్ లో మరిన్ని అవకాశాలు అందుకుంటుందని అంచనా వేస్తున్నారు. టాప్ హీరోల చిత్రాల్లో కూడా ఛాన్సులు దక్కించుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని అంటున్నారు. అప్ కమింగ్ స్టార్ హీరోయిన్ అంటూ జోస్యం చెబుతున్నారు.అయితే ఇండస్ట్రీలో చాలా మంది బ్యూటీలు.. మొదట్లో తెరపై గ్లామరస్ గా కనిపించినా.. ఆ తర్వాత ఆ జోనర్ కు దూరం అవుతున్నారు. మరికొందరు ఏ రోల్ అయినా సరే చేయడానికి రెడీ అంటున్నారు. ఇంకొందరు హోమ్లీగా కనిపిస్తూనే గ్లామర్ రోల్ లో అదరగొడుతున్నారు. మరి భాగ్యశ్రీ.. అప్ కమింగ్ సినిమాల్లో ఎలాంటి రోల్స్ పోషిస్తుందో, తెలుగు డెబ్యూ మూవీతో ఎంతటి హిట్ అందుకుంటుందో వేచి చూడాలి.

# పోర్చుగల్ అవుట్.. చివరి మ్యాచ్ ఆడేసిన రొనాల్డో!



యూరో కప్-2024 ఫుట్‌బాల్ టోర్నీలో మాజీ చాంపియన్ పోర్చుగల్‌కు చేదు అనుభవం ఎదురైంది. కీలకమైన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో ఫ్రాన్స్ చేతిలో ఓడిపోయింది.తద్వారా రిక్తహస్తాలతో టోర్నమెంట్ నుంచి నిష్క్రమించింది.ఈ క్రమంలో ప్రతిష్ఠాత్మక యూరో కప్ టోర్నీలో పోర్చుగల్ లెజెండరీ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో శకం ముగిసినట్లయింది. కాగా జర్మనీ వేదికగా జరుగుతున్న యూరో కప్ 2024 ఎడిషన్‌లో స్లొవేనియాను ఓడించి క్వార్టర్స్‌లో అడుగుపెట్టిన పోర్చుగల్.. తాజాగా ఫ్రాన్స్‌తో తలపడింది.ఇరు జట్లు ఒక్క గోల్ కూడా చేయలేకనూట ఇరవై నిమిషాల పాటు సాగిన ఈ కీలక మ్యాచ్‌లో ఇరు జట్లు ఒక్క గోల్ కూడా చేయలేకపోయాయి. ఈ నేపథ్యంలో పెనాల్టి షూటౌట్‌లో భాగంగా ఫ్రాన్స్ 5-3తో పోర్చుగల్‌పై పైచేయి సాధించింది. ఈ క్రమంలో కెలియన్ ఎంబాపే బృందం సెమీస్‌కు దూసుకెళ్లింది.మరోవైపు భారీ అంచనాలతో టోర్నీలో అడుగుపెట్టిన పోర్చుగల్ ఇంటిబాట పట్టింది. కాగా 39 ఏళ్ల రొనాల్డోకు జాతీయ జట్టు తరఫున ఇదే చివరి మ్యాచ్ కానుంది. ఇందుకు సంబంధించి ఈ పోర్చుగల్ ఆటగాడు ఇప్పటికే సంకేతాలు ఇచ్చాడు.ఇక ఆరోసారి యూరో కప్‌లో భాగమైన రొనాల్డో ఈ టోర్నీలో రికార్డు స్థాయిలో 14 గో??ల్స్ సాధించాడు. అయితే, ఈసారి మాత్రం షూటౌట్‌లో మినహా గోల్స్ స్కోర్ చేయలేకపోయాడు.

పోర్చుగల్ వీరుడిగానే కాదు..

అంతర్జాతీయ ఫుట్‌బాల్ చరిత్రలో క్రిస్టియానో రొనాల్డో అత్యధిక గోల్స్ వీరుడిగా కొనసాగుతున్నాడు. పోర్చుగల్ తరఫున అతడు 130 గోల్స్ కొట్టాడు.

మరోవైపు.. అర్జెంటీనా దిగ్గజం లియోనల్ మెస్సీ 108 గోల్స్‌తో రెండో స్థానంలో కొనసాగుతున్నాడు. అయితే, మెస్సీ ఖాతాలో వరల్డ్‌కప్ ఉండగా.. రొనాల్డోకు మాత్రం ఆ లోటు అలాగే ఉండిపోయింది. కాగా యూరో కప్-2024లో ఫ్రాన్స్ సెమీ ఫైనల్లో స్పెయిన్‌తో తలపడనుంది.

# 2007 కంటే ఈ వరల్డ్ కప్ నాకెంతో ప్రత్యేకం.. ఎందుకంటే?: రోహిత్ శర్మ



13 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత టీమిండియా వరల్డ్ కప్ ను సాధించి.. 140 కోట్ల మంది భారతీయుల గుండెలను ఉప్పొంగేలా చేసింది. చివరిగా 2011లో వన్డే వరల్డ్ కప్ ను ముద్దాడిన భారత్, మళ్లీ ఇన్ని సంవత్సరాల తర్వాత ప్రపంచ కప్ ను సొంతం చేసుకుంది.ఇక వరల్డ్ కప్ ట్రోఫీతో స్వదేశంలో అడుగుపెట్టిన భారత్ కు అఖండ స్వాగతం లభించింది. విమానాశ్రయంలో దిగిన దగ్గర నుంచి అడుగడుగునా ఫ్యాన్స్ విశ్వ విజేతలకు బ్రహ్మరథం పట్టారు. కాగా.. 2007 వరల్డ్ కప్ కంటే ఈ ప్రపంచ కప్ నాకెంతో స్పెషల్ అంటూ ఆసక్తికర కామెంట్స్ చేశాడు కెప్టెన్ రోహిత్ శర్మ. ఆ వివరాలు..టీ20 ప్రపంచ కప్ సాధించిన టీమిండియా వీరులకు అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఇక ముంబైలో నిర్వహించిన విజయోత్సవ ర్యాలీలో ఓపెన్ టాప్ బస్ లో వరల్డ్ కప్ ట్రోఫీతో ఫ్యాన్స్ ను ఉద్దేశిస్తూ.. భారత ప్లేయర్లు అభివాదం చేస్తూ ముందుకుసాగారు. ఈ విన్నింగ్ పరేడ్ ను చూసేందుకు లక్షల్లో అభిమానులు తరలివచ్చారు. ఇక ఈ ర్యాలీ అనంతరం వాంఖడే స్టేడియంలో బీసీసీఐ ఆటగాళ్లకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించింది. ప్లేయర్లు గ్రౌండ్ లోకి అడుగుపెట్టగానే ఫ్యాన్స్ పెద్ద ఎత్తున జయహో భారత్.. ఛాంపియన్స్ అంటూ నినాదాలు చేశారు. ఆటగాళ్లు మాస్ డ్యాన్స్ లతో ప్రేక్షకులను అలరించారు.ఇదిలా ఉండగా.. ఈ విజయంపై రోహిత్ శర్మ స్పందిస్తూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశాడు. రోహిత్ మాట్లాడుతూ..'2007 టీ20 వరల్డ్ కప్ ను నేను ఎప్పటికీ మర్చిపోలేను. ఎందుకంటే? అది కెరీర్ లో తొలి ప్రపంచ కప్. అప్పుడు కూడా ఇదే ముంబైలో విన్నింగ్ పరేడ్ జరిగింది. కానీ ఈ ప్రపంచ కప్ నాకెంతో ప్రత్యేకం. దానికి కారణం లేకపోలేదు. ఈ ప్రపంచ కప్ సాధించిన జట్టుకు నేను సారథిగా ఉన్నాను. దాంతో ఇది నా జీవితంలో ఎప్పటికీ గుర్తుండిపోతుంది. ఈ ట్రోఫీ సాధించడం నాకు నిజంగా గర్వకారణంగా ఉంది. 140 కోట్ల ఇండియన్స్ కల నెరవేర్చినందుకు గర్వకారణంగా ఉంది' అంటూ రోహిత్ శర్మ చెప్పుకొచ్చాడు. మరి రోహిత్ వ్యాఖ్యలపై మీ అభిప్రాయాలను కామెంట్స్ రూపంలో తెలియజేయండి.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA - 522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH, EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , emil srikanth9550389070@gmail.com